## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:89 | శనివారం అక్టోబరు 25 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



విక్టోరియా పార్లమెంట్ సందర్శన

ఆస్ట్రేలియాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం పలికారు. శాసన ప్రక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పేజి 2లో

## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

### ఆర్జెడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు



బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగత్‌బంధన్' కాదని.. 'లత్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. పేజి 2లో



## డిజైన్ లోపం..

## ఆ 2 నిమిషాలే కీలకం

### 'స్లీపర్'లో ఎందుకీ ప్రమాదాలు..?

కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్న ప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. మరి ఈ ప్రమాదాలకు కారణాలేంటి..? పేజి 2లో



# కర్నూలు బస్సు ప్రమాదం..

## నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు



- ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు ఆదేశాలు జారీ చేశారు.
- అన్ని జిల్లాల్లో బస్సులకు సాంకేతిక తనిఖీలు చేపట్టాలని అన్నారు.
- ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
- ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.

అమరావతి: కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.
ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.

## కర్నూలు ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను బలోపేతం చేయాలి: తెలంగాణ గవర్నర్



2 లో

## కర్నూలు దుర్ఘటన.. 16 బృందాలతో దర్యాప్తు: హోం మంత్రి అనిత



కర్నూలు: కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. పేజి 2లో

## కర్నూలు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించాం: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: కర్నూలు బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరిన నేపథ్యంలో.. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు బస్సుల వేగ నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు. పేజి 2లో

## సమాజ దిక్సూచులు విద్యార్థులు

-వ్యవసాయంలో సాంకేతిక పరిశోధనలో కృషి

-రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



జన సముద్రం న్యూస్, కోహెడ అక్టోబర్ 24:
( కోహెడ ప్రసాదరావు)
విద్యార్థులు సమాజానికి దిక్సూచుల్లా పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పరిశోధనలు మరిన్ని జరిపి రైతులకు మేలు జరిగేలా కృషి చేయాల్సిన బాధ్యత పరిశోధనా విద్యార్థులపై ఉందని ఆయన అన్నారు.
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని కావేరి విశ్వవిద్యాలయం, కావేరి సీడ్ కంపెనీ ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుక్రవారం సందర్శించారు. 2లో..

# సమాజ దిక్సూచులు విద్యార్థులు



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ శుక్రవారం వర్గల్ మండలంలోని కావేరి యూనివర్సిటీ, కావేరి సీడ్స్ కంపెనీని సందర్శనకు రాగ జిల్లా కలెక్టర్ కె హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ రెండు సంస్థలు తమ తమ రంగాలలో సాధించిన అసాధారణ పురోగతి, విజయాలు, పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి) కార్యక్రమాలను యూనివర్సిటీ చాన్సిలర్ జీ.వి. భాస్కరరావు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.ప్రవీణ్ రావు, సమక్షంలో గవర్నర్ పరిశీలించారు .యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులను కలిసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థులు ఈ సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ ఉత్పత్తిని, సాంకేతికతను, పరిశోధనలను అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగంలో తీసుకుంటున్న కార్యక్రమాల గురించి గవర్నర్ జిస్ట్ దేవ్ వర్మ తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఆయన మొదట కావేరి యూనివర్సిటీని సందర్శించి యూనివర్సిటీ ప్రొఫైల్ ను పరిశీలించారు. తదుపరి ఎంటమాలజీ , పాథాలజీ, సాయిల్ సైన్స్,బ్రీడింగ్ , ఫిజియోలజీ ల్యాబ్స్ ను , విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో వివిధ రకాలైన డ్రోన్ టెక్నాలజీ ,రోబో టెక్నాలజీ, 3డి ప్రింటింగ్ ఏ.ఆర్ %డ% వి.ఆర్ మోడల్స్, మరియు అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ ఆయన పరిశీలించారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ,వర్మి కంపోస్ట్ కార్యక్రమాలను పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ రీసెర్చ్ సెంటర్లో టిష్యూ కల్చర్, జినోమిక్స్, స్పీడ్ బ్రీడింగ్, ప్లాంట్ హెల్త్ ల్యాబ్స్, జీన్ బ్యాంక్ లను సందర్శించి ఇవి చాలా అదునాతనంగా ఉన్నాయని అభినందించారు. కావేరి యూనివర్సిటీ చాన్సలర్ జి.వి. భాస్కరరావు మాట్లాడుతూ, గవర్నర్ సందర్శన విశ్వవిద్యాలయానికి ఒక గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల మొత్తం అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం తీసుకుంటున్న ప్రతిపాదనలు, పథకాలను వివరించారు. వైస్ చాన్సలర్ డాక్టర్ వి. ప్రవీణ్ రావు మాట్లాడుతూ, కావేరి యూనివర్సిటీ పరిశోధనలో కొత్త దారిని చూపించడానికి కట్టుబడి ఉందని, కావేరి సీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఒక మనోబలం కలిగిస్తాయని తెలిపారు. గవర్నర్ విష్ణుదేవ్ వర్మ రాక సందర్భముగా సిపి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏసిపి నరసింహులు, సి ఐ మహేందర్ రెడ్డి లు పటిష్టమైన బందోబస్తు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో వి.చంద్రకళ, వర్గల్ తాసిల్దార్ రఘువీరా రెడ్డి, ఏసిపి నరసింహులు, సిఐ మహేందర్ రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి. శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పొలసాని , అగ్రికల్చరల్ డీన్ ఏ .ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్, ప్రొఫెసర్లు,శాస్త్రవేత్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

అక్టోబర్ 25న హల్దీ వేడుకతో పెళ్లి సంబరాలు మొదలవుతాయి. అక్టోబర్ 26న సంప్రదాయబద్ధంగా పెళ్లికొడుకు కార్యక్రమం జరగనుంది. అక్టోబర్ 28న మెహందీ వేడుక, 29న సంగీత్ నైట్ నిర్వహించనున్నారు. చివరగా, అక్టోబర్ 30న రాత్రి 10:35 గంటలకు శుభ ముహూర్తాన రోహిత్, శిరీష ఒక్కటవ్వనున్నారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాల నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు - భువనేశ్వరి దంపతులు పెద్దలుగా ఈ వివాహ వేడుకలో పాల్గొననున్నారు. రోహిత్, శిరీషల పరిచయం వెనుక ఒక ఆసక్తికరమైన నేపథ్యం ఉంది. వారిద్దరూ కలిసి నటించిన 'ప్రతినిధి?2' సినిమా షూటింగ్ సమయంలోనే స్నేహం ఏర్పడింది. అది క్రమంగా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్ 13న హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో వీరి నిశ్చితార్థం ఘనంగా జరిగింది.

# నేరాల రేటులో ముందున్న డబుల్ ఇంజన్ సర్కార్లు

మొదటి పేజీ తరువాయి

నేరాల రేటులో భాజపా పాలిత రాష్ట్రాలే ముందువరుసలో ఉన్నాయని, అక్కడ వారు ఏం చేస్తున్నారని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. మహాగఠ్‌బంధన్ ఈ నిరుపయోగమైన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కూలదోస్తుందన్నారు. ఒక ఇంజిన్ అవినీతిమయమైందని, మరో ఇంజిన్ నేరపూరితమైందని దుయ్యబట్టారు. బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించిన సంగతి తెలిసిందే.




దానిపై తాజాగా మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ స్పందించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే.. అవినీతి రహిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బిహార్ రాజధాని పట్నాలో మాట్లాడారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం పాల్పడిన 55 కుంభకోణాల గురించి ప్రధాని మోదీనే వెల్లడించారు. ఆ అవినీతిపై ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు..? మోసాలు జరుగుతున్నప్పుడు, ఎలాంటి చర్యలు లేనప్పుడు దానిని జంగల్ రాజ్ అంటారని ఎత్తి పొడిచారు. ఆర్జేడీ తేజస్వి వ్యాఖ్యల వేళ.. భాజపా స్పందించింది. ఆయన్ను అవినీతిపరుడని కేంద్ర మంత్రి నిత్యానంద్‌రాయ్ అభివర్ణించారు. అవినీతికి పర్యాయపదంగా మారిన వ్యక్తి దాని గురించి మాట్లాడుతుంటే షాకింగ్‌గా ఉంది. అపారమైన సంపదను కూడబెట్టుకున్న ఈ కుటుంబం వల్ల బిహార్ వెనక్కి వెళ్లిపోయిందని వ్యాఖ్యలు చేశారు. యాదవ్ కుటుంబసభ్యులు పలు కేసులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ విమర్శలు చేశారు.దీనికిముందు బిహార్ ప్రజలనుద్దేశించి మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారని ధ్వజమెత్తారు.

# కర్నూలు దుర్ఘటన.. 16 బృందాలతో దర్యాప్తు: హెూం మంత్రి అనిత

మొదటి పేజీ తరువాయి

ప్రమాదం నేపథ్యంలో త్వరలో తెలంగాణ, ఏపీ, కర్ణాటక మంత్రుల సమావేశం నిర్వహిస్తామన్నారు. బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. ఓవర్ స్పీడ్ నియంత్రణకు కమిటీ వేస్తామని తెలిపారు. ప్రైవేటు ట్రావెల్స్ మధ్య అనారోగ్యకర పోటీ ఉందని, దాన్ని నివారిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలు వచ్చాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెూం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.

బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. " బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోంది" అని ఎస్పీ వివరించారు.

# ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ ? విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు.ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## కర్నూలు ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను బలోపేతం చేయాలి: తెలంగాణ గవర్నర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళు_న్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేమూరి కావేరి మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

# జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

మొదటి పేజీ తరువాయి



'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు.బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా (ఃఏఖ) శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## డిజైన్ లోపం.. ఆ 2 నిమిషాలే కీలకం: 'స్లీపర్'లో ఎందుకీ ప్రమాదాలు..?

మొదటి పేజీ తరువాయి

**లడిజైన్ లోపమేనా..?**




సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 2x1 సీటింగ్ ఉంటుంది. 30 నుంచి 36 బెర్త్‌లు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36-40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. అయితే బెర్త్‌లను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువమంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు.

**కర్నూలు జిల్లాలో దగ్ధమైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు..**

ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది. సాధారణంగా వీటి ఎత్తు 8-9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తు వల్ల రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు.

**అలసట.. మగత..**

300 నుంచి 1000 కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్‌కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడా ఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటుచేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్ర మత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి.

**ఆ రెండు నిమిషాలే కీలకం..**

ప్రమాదాల సమయంలో మొదటి రెండు నిమిషాల్లో ప్రతిస్పందించే తీరే అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలోనే ఉంటారు. సీట్లలో మెలకువగా ఉన్నవారు లేదా ప్రమాదం జరిగిన వెంటనే తేరుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక, అప్పర్ బెర్త్‌ల్లో ఉన్నవారు బయటపడటం చాలా క్లిష్టంగా ఉంటోందని అంటున్నారు.

**చైనాలో నిషేధం..**

ఈ స్లీపర్ బస్సులు తొలుత పశ్చిమదేశాల్లో నడిపేవారు. సిటీల మధ్య వినోద ప్రయాణాల కోసం వీటిని వినియోగించేవారు. ఆ తర్వాత సాధారణ ప్రజా రవాణాలో ఇవి భాగమయ్యాయి. అయితే, వీటిల్లో జరుగుతోన్న ప్రమాదాల కారణంగా కొన్ని దేశాలు స్లీపర్ బస్సుల వినియోగాన్ని తగ్గించుకుంటున్నాయి. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో 2012లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది.




# చలో హైదరాబాద్ ఆత్మ గౌరవ మహా ప్రదర్శన ను విజయవంతం చేయండి, చిన్న సుబ్బారావు మాదిగ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఓసి క్లబ్ లో ఎమ్మార్పీఎస్ ,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఎంఎస్పీ పార్టీ జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి మాదిగలి అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నేటికీ కుల వివక్షత కొనసాగుతుందనడానికి ప్రధాన సంఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజే గావాయిపై జరిగిన దాడినే ప్రధానంగా చూడాల్సిన అవసరం ఉంది, ఈరోజు దేశంలో ఉండబడిన దళితులకు రక్షణ లేకుండా పోయిందడానికి సిజేపై జరిగిన దాడే ప్రధాన అవసరంగా మనం చూడాల్సిన బాధ్యత ఉంది పౌరులు సమాజం మేధావి వర్గం మొత్తం కూడా ముక్తకంఠం తోటి సీజేపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాం, అందులో భాగంగానే పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ ఒకటో తారీఖున దళితుల ఆత్మగౌర ర్యాలీని



ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి శ్రేణులు అందరూ జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లాలో ఉండబడిన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ పాత కమిటీలు అన్నిటిని రద్దు చేస్తూ ప్రస్తుతం అన్ని మండలాలకు నూతన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జీలతోపాటు ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ గా కందిపాటి బిక్షపతి మాదిగ , కో కన్వీనర్ గా మిడతపల్లి యాకయ్య మాదిగ లను అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గా పోలేపాక ప్రవీణ్ మాదిగ లను నియమించడం జరిగింది ప్రస్తుతము ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చాగంటి రమేష్ ఎం ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు పోలెపాక ఎల్లయ్య లను ప్రస్తుతం బాధ్యతల నుండి తొలగిస్తూ నూతన నిర్మాణం లో భాగంగా అందరు కలిసి పనిచేయాల్సిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ వీహెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంటిపూడి అరుణ్ మాదిగ విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెలగల వెంకన్న బీహెచ్ కేసు జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న పిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడియా శ్రీరాములు విహెచ్పిఎస్ మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు కాలేరు జ్యోతి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ డోర్నకల్ మండల అధ్యక్షులు మాతంగి అనిల్ ఏసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు పిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బైగల్ల సహదేవుడు బిహెచ్పిఎస్ గార్ల మండలం ఇన్చార్జి కొండా వెంకటేశ్వర్లు విహెచ్పిఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు జెల్ల ఉపేందర్ ఎంఎస్పి తొర్రూరు మండల ఇన్చార్జి మంద యాకమల్లు ఎంఎస్పి జిల్లా నాయకులు పులి సోమయా మాదిగ విహెచ్పిఎస్ కొరివి మండల అధ్యక్షులు గండమల్ల సంజీవ ఎమ్మెస్ పి జిల్లా సీనియర్ నాయకులు మిరియాల శీను ఎమ్మార్పీఎస్ తొర్రూరు మండల ఇన్చార్జి మధు ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు శేషం కిరణ్ మండల అధ్యక్షులు బందెల కిరణ్ తదితరులు పాల్గొన్నారు,

# త్రివర్ణ పార్క్ అభివృద్ధి కై కృషి చేశాం

- త్రివర్ణ పార్క్ నేమ్ బోర్డ్ ఏర్పాటు కార్యక్రమంలో, త్రివర్ణ పార్క్ అభివృద్ధి కమిటీ చైర్మన్
- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ డి అజయ్ సారధి రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ఇందిరా గ్రౌండ్ బద్దకల త్రివర్ణ పార్క్ నేమ్ బోర్డు ఏర్పాటు కార్యక్రమం నేడు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా నేమ్ బోర్డు ను ఆవిష్కరించి అనంతరం త్రివర్ణ పార్కు అభివృద్ధి కమిటీ చైర్మన్ సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ నాడు ఈ ప్రాంతంలో గ్రీన్ ల్యాండ్ ను అన్యాక్రాంతం




కాకుండా సిపిఐ ఆధ్వర్యంలో అటు మున్సిపాలిటీలో ఇటు ప్రజాక్షేత్రంలో అనేక ఆందోళనను నిర్వహించి అన్యాక్రాంతం కాకుండా కాపాడి సుమారు కోటి రూపాయల వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు అనునిత్యం పార్కును అభివృద్ధికై పాటుపడుతున్నామన్నారు పార్కు లో ఎటువంటి సమస్యలు వచ్చిన ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు మున్సిపాలిటీ మరియు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా ఇంకా అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని పార్కు ముందు సిసి రోడ్డు మరియు జిమ్ మ్యాట్ కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు 22వ వార్డులోపార్కుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు భవిష్యత్తులో ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని పార్కుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు భవిష్యత్తులో ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వాకర్స్ పసునూరు విజయ్ కుమార్ బూదియా నాయక్ లింగారెడ్డి శ్రీనాథ్ శ్రీనివాసరెడ్డి కొండ్ల రమేష్ జంగ నారాయణ కృష్ణ ప్రసాద్ సాదిక్ నరసయ్య రాములు గాష్కంటి వెంకన్న వెంపటి జగదీష్ గంజి అజయ్ కుమార్ రెడ్డి సత్యనారాయణ పెరుగు కుమార్ వీరవెల్లి రవి గాదం శ్యాంప్రసాద్ యాదవ్ రవిచంద్రబోస్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# తుల్జాభవానీ మాత విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గోన్న. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ తుల్జాభవానీ మాతా దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన.. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి . పూజా కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది .ఈ సందర్భగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. మాట్లాడుతూ. దేవాలయాలు మనలో ఆధ్యాత్మికతను పెంపొందించి,శాంతిని అందించే గొప్ప నిలయాలు అని,ఆలయాల అభివృద్ధికి అందరం సహకారం అందించాలని, మన సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తూ, భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని తెలుపుతూ, కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న తుల్జాభవాని మాతా దేవాలయ అభివృద్ధికి తండా వాసుల,స్థానిక నాయకుల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి రూ. 3,00,000/-(మూడు లక్షలతో) సహకారం అందించడం జరిగిందని,మొదటి విడతగా ఆలయ నిర్మాణానికి రూ. 1,00,000 (ఒక లక్ష)(చెక్ రూపకంగా) అందించడంతో పాటు రెండో విడతగా ఆలయానికి రూ. 2,00,000 (రెండు లక్షలతో)పెయింటింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందని,ఆలయ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, దేవాలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మా తండా తుల్జా భవానీ మాత దేవాలయ నిర్మాణానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .అడిగిన వెంటనే స్పందించి ఆలయ అభివృద్ధికి రూ. 3,00,000 లతో సహకారం అందించారని,ఇంత త్వరితగతిన పెద్ద మొత్తంలో తోడ్పాటును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .ఎల్లాపుడు రుణపడి ఉంటామని,వారికి భవిష్యత్ లో కూడా తోడుగా నడుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భిక్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్, ఆలయ కమిటీ సభ్యులు. బిచ్యానాయక్, నర్సింగ్, లక్ష్మణ్, నరేష్, జన్య, రాజు, దేవుల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలినీ డి కొట్టి యువకుడి దుర్మరణం

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 24**

ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ శివారులోని సత్య పీర్ల దర్గా సమీపంలో సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి పై ట్రాక్టర్ ట్రాలీని తన ద్విచక్ర వాహనం తో వెనుక నుండి ఢీకొట్టి గజసింగవరం గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీను అనే యువకుడు దుర్మరణం చెందినట్లు ఎల్లారెడ్డి పేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలంలోని గజసింగవరం గ్రామానికి




చెందిన శివరాత్రి శ్రీను తన గ్లామర్ బైక్ పై ఎల్లారెడ్డి పేటకు వస్తుండగా సత్యపీరీల దర్గా మూల మలుపు వద్ద ఉదయం పదిగంటల కు తన ముందు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీని డి కొట్టాడు తలకు బలమైన గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శ్రీను అప్పటికే మరణించినట్లు ఆసుపత్రి డాక్టర్లు ధృవీకరించడంతో మృతిని సోదరుడు శివరాత్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ ఐ రాహుల్ రెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి సతీమణి కోటగిరి లక్ష్మీ మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





ఆలేరు మండలం మందనపల్లి లో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి సతీమణి కోటగిరి లక్ష్మీ మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించినారు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు మరియు అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అయిల వినోద్ గౌడ్ యాక్సిడెంట్ అయి రెండు కాళ్లు విరిగినందున వారిని పరామర్శించినారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మొగులగాని మల్లేష్ గారు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ యూత్ అధ్యక్షులు ఐల కృష్ణ మందనపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుంచు మహేందర్ మాజీ ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ని కలిసిన చింతల

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.24) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



భారతీయ రాష్ట్ర సమితి అధినేత మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి గ్రామంలో ని ఫామ్ హౌస్ లో సన్నాక సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకై పలు సలహాలు,సూచనలు,అభిప్రాయాలు తెలిపారు. జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తుందని ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాటూరు పెద్ద ట్యాంకులోకి కలుషిత నీరు...

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**



ఆ కలుషిత తాగునీరు నే ప్రజలకు సరఫరా చేస్తున్న అధికారులు.. మాటూరు విద్యానగర్ కాలనీలో వెలగన వీధి దీపాలు.. పట్టించుకోని సంబంధిత సెక్రటరీ... అనేక అవస్థలు పడుతున్న మాటూరు విద్యానగర్ కాలనీ వాసులు.. మండల పరిధిలోని మాటూరు విద్యానగర్ కాలనీ వద్ద పెద్ద వాటర్ ట్యాంకు ను శుభ్రం గా కడగగా పోవటంతో మంచినీరు అలుషితనీరుగా మారిపోయాయి ఎర్ర రంగులోకి వస్తుందని అదే నీరును ప్రజలకు త్రాగేందుకు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ కలుషిత నీరు తాగితే అనేక రోగాలు బారిన ప్రజల పడతారని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటివరకు ట్యాంకును శుభ్రం చేయటం లేదని బ్లేస్సింగ్ కూడా సక్రమంగా వేయట్లేదని గ్రామస్తులు వాపోతున్నారు కలుషితనీరు తాగితే విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. విధంగా గత కొద్ది రోజులుగా మాటూరు విద్యానగర్ కాలనీలో వీధి దీపాలు వెలగట్టలేదని రాత్రి సమయంలో చీకటిగా కాలనీ అంతా ఉంటుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గ్రామ సెక్రటరీ కలగజేసుకుని వెంటనే పెద్ద వాటర్ ట్యాంకును శుభ్రం చేయించి శుభ్రమైన నీరుని అందించాలని అదేవిధంగా కాలనీలో వివిధ దీపాలు వెంటనే వేపించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ బడుల పై ఎమ్మెల్యే నజర్..

- వరుస తనిఖీలతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం..
- మోడల్ స్కూల్ లో ఇద్దరి టీచర్ల ను బదిలీ చేయాలని ఆదేశం..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24**





మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అనంతరంలో ఉన్న మోడల్ స్కూల్ పరిస్థితులపై ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆగ్రహంవ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా లో ప్రభుత్వ గురుకులాలు,బడులపై పని తీరు పై మురళి నాయక్ దృష్టి పెట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తోందని, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఎవ్వరూ ఆటంకం కలిగించకూడదని ఎమ్మెల్యే హెచ్చరించారు. టీచర్ల మధ్య విభేదాలు, పాఠశాలపై నిర్లక్ష్యం చూపడం బాధాకరమని వ్యాఖ్యానించారు. తనిఖీ సందర్భంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. గతం లో ఎన్నడూ లేని విధంగా రేవంత్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పని చేస్తోందని, ఉపాధ్యాయులు కూడా ఆ బాధ్యతను గుర్తుంచుకోవాలన్నారు. మోడల్ స్కూల్ అంటే అందరికీ ఆదర్శం కావాలని, సమస్యల కేంద్రంగా మారకూడదని హెచ్చరించారు.

# చేజారి పోతున్న పత్తి పొలాలు

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిది //గద్దల కళ్యాణ్..**



మధిర,పలు ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం వర్షం కురిసింది. రైతులకు నష్టం జరిగినట్లయింది. ఈ ఏడాది పత్తి సాగులో మొదటి నుంచి అవాంతరాలు వస్తుండగా దిగుబడి తగ్గుతోంది. ఇంతలోనే భారీ వర్షం కురవడంతో రైతుల ఆశలు ఆవిర య్యాయి. చెట్ల నుంచి పత్తి కారి పోతుండ గా, మరో రెండు రోజుల పాటు వర్షం ఉంటే పత్తి చేజారినట్లేనని చెబుతున్నారు. మిగిలిన పత్తి కూడా నల్లబడి మద్దతు ధర దక్కదని ఆవేదన చెందుతున్నారు. ఎకరాకు రెండు, మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఈమేరకు ప్రభుత్వం స్పందించి రంగు మారిన పత్తిని కూడా సీసీఐ ద్వారా మద్దతు ధరతో కొనుగోలు చేయించాలని కోరుతున్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు

● జూమ్ సమావేశంలో అధికారుల్ని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 24: (కోహెడ ప్రసాదరావు)**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా కొనసాగాలని అందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపైన అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీఓ, డిఆర్డిఓ-ఏపిఎం.సిసి, డీసీఎస్ఓ, డిఎంఎస్ఓ, డిఎం మార్కెటింగ్ సెక్రటరీ, డిసిఓ.సిఈఓ, పిడి మెప్మా, డిఏఏడిఏ, ఏంఏఓ తహసీల్దార్లు అందరితో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం శుక్రవారం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో సక్రమంగా నిర్వహించాలని ఎక్కడ కూడా ఎలాంటి అవరోధాలు ఒడిదుడుకులు, అక్రమాలు జరగకుండా అత్యంత పారదర్శకంగా కొనుగోలు జరగాలని అన్నారు. వరికోతలు వేగంగా కొనసాగుతున్నాయని, అంతే వేగాంగా కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా ఉండాలని సూచించారు. 439 సెంటర్లను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. సెంటర్ లలో పాడి క్లీనర్లు, కాంటలు, తేమశాతం కొలత యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, హమాలీ, తాగునీటి వసతి, టెంట్, పాడి క్లీనర్ ల కోసం కరెంట్ కనెక్షన్ సెంటర్ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలి. రిజిస్టర్ లు తప్పనిసరిగా మెయింటెన్ చెయ్యాలని సూచించారు. సెంటర్ కు కేటాయించిన మిల్లర్ యజమానులకు టచ్ లో ఉండి మిల్లులో దిగుమతిలో జాప్యం కాకుండా చూసుకోవాలని కోరారు. ఆయా జిల్లా అధికారులు ఎక్కువ శాతం వడ్లు వచ్చే ప్రాంతాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయని ఆరా తీసి వెంటనే పరిష్కరించాలని 2 నెలలు పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని రోజు సెంటర్ లను పర్యవేక్షణ చెయ్యాలని తెలిపారు. డైలీ రిపోర్ట్ అప్డేట్ చెయ్యాలని కోరారు. అందరూ అధికారుల సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. తేమశాతం రాగానే ఎప్పటికప్పుడు లోడ్ చేసి పంపించే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. హమాలీలను ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కువ మంది సెంటర్ లో ఉండే విదంగా చూసుకోవాలనీ రైతులకు ఇబ్బందులు కలగకుండా వారి ధాన్యాన్ని అమ్ముకొని వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీసీఎస్ఓ తనూజ, డిఎంఎస్ఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేఎం గ్రాండ్ ఏసి బంక్వేట్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టియుడబ్ల్యూజే 143 రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



యాదగిరిగుట్ట పట్టణంలో కేఎం గ్రాండ్ ఏసీ బంక్వేట్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేయం గ్రాండ్ ఏసి హాల్ యాజమాన్యమైన గడ్డమీది మాధవులు గౌడ్, ఆరె వెంకటేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు టియుడబ్ల్యూజే 143 రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ డబ్ల్యూ జే మొహమ్మద్ షానూర్ ఫసియుద్దీన్, జర్నలిస్టు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎం గ్రాండ్ హొటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య

● హాజరైన యాదగిరిగుట్ట ఎసిపి శ్రీనివాస్ నాయుడు

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.24) జనసముద్రం న్యూస్**



యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు కె ఎం గ్రాండ్ హొటల్ ను ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య రిబ్బన్ కట్ చేసి హొటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హొటల్ యజమాన్యం ఆరె వెంకటేష్ ,జర్నలిస్టు రాష్ట్ర నాయకులు గుండు ముత్తయ్య గౌడ్,వడాయిగూడెం మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్,పివిన్ కృష్ణ గౌడ్ లు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం హొటల్లోని మినీ ఫంక్షన్ హాల్ కు గుమ్మడి కాయ కొట్టి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హొటల్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి అతిధికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సుచి రుచికరమైన టిఫిన్ భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , రాజ్ గోపాల పేట మాజీ సర్పంచ్ ఎల్ల రాజేంద్ర , మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ , వడాయిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్ (డుమ్ము) , ప్రధాన కార్యదర్శి నీలాంజనేయులు గౌడ్ , సీఈఓ నోముల నరసింహ యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు కోల సందీప్ , గుండు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.24) జనసముద్రం న్యూస్**



యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన కొప్పుల సత్తయ్య గౌడ్ కాలు సర్జరీ కోసం పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్లో చేరడం జరిగింది.కాగా ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సర్జరీ కోసం 75 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్,చొల్లేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్నం శ్రీనివాస్ కురుమ,చొల్లేరు గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డమీద శ్రీనివాస్ గౌడ్,వలిగొండ మండలం రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్,మమ్మద్ జానీ,ఎర్రగుంట స్వామి,కొరకప్పుల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.24) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యే లకు అక్టోబర్.24 నాడు 176 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.24) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**



హైదరాబాద్ కొంగర కలాన్,పిఎస్ఆర్ శ్లోకలో పోచంపల్లి మాజీ జెడ్పిటిసి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నాయకులు రామసాని నివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు ప్రజల గృహకలల సాకారం

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 24**



రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్న రోజులు వేములవాడ రూరల్ మండలం పోచెట్టిపల్లి అర్బన్ మండలం గుర్రవాని పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు కొత్త ఇళ్లలో అడుగుపెడుతున్న కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేస్తూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని ప్రతి కుటుంబం సంతోషంగా సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.

# యాదవులను మోసం చేస్తున్న రాజకీయ నాయకులు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 23)**







రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల సలహాదారులు బొల్లు భూమయ్య, మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి ఉమ్మడి మండలాల యాదవ సంఘం సభ్యులు తెలంగాణ ఉద్యమం కన్నా ముందు 19 గుంటలు హెచ్ పీ పెట్రోల్ బంక్ దగ్గర సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారికి పక్కన గల భూమిని యాదవ సంఘం సభ్యులు రైతు దగ్గర నుండి కొనుగోలు చేశారు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన యాదవ సంఘం సభ్యులు చేసిన పోరాటానికి టిఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు యాదవులు మాట ఇస్తే ప్రాణం పోయినా వెనుకడుగు వేయరని ఎంపీ నిధుల కింద మూడు లక్షల రూపాయలు కేసీఆర్ నిధులు మంజూరు చేయగా మూడు లక్షల వరకు పిల్లర్లు బేస్మెంట్ లేపగా తధానంతరం నిధులు లేక యాదవ సంఘం కమిటీ హాల్ పనులు ఆగిపోయాయి దీన్ని ఆసరాగా చేసుకుని సంఘం పనులను చూసి నడుస్తున్న పనితీరును ఓర్వలేని టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ లోకల్ నాయకులు మీ యాదవులకు రోడ్డుపైన సంఘాలు ఎందుకు గొర్రెలు కాసుకుని బతకాలి పల్లెటూరులోనే సంఘాలు ఉండాలి అని ఎమ్మార్వో కు కంప్లైంట్ చేశారు అట్టి భూమి లావణ్ పట్టా భూమి అని ఎవరు అమ్మరాదు కొనరాదు అని దానిపై కేసు వేయించిన టిఆర్ఎస్ బడ నాయకుడు ఇదే విషయమై టీఆర్ఎస్ ముఖ్య నాయకుని దగ్గరికి యాదవ సంఘం నాయకులు అందరూ వెళ్లి మా సంఘంపై ఇంత కక్ష ఎందుకు మీకు మేం సొంతంగా కొనుక్కున్నాము కదా దానిపై మీకెందుకు ఈ కుట్ర అని అడగగా అక్కడ కాకుండా ఎల్లారెడ్డిపేటలోని రోడ్డుకు కాకుండా లోపలికి లవన్ పట్టా భూమి అయినా సరే కొనుక్కోండి అప్పుడు ప్రభుత్వంతో నేను మాట్లాడి నిధులు మంజూరు చేస్తానని చెప్పిన టిఆర్ఎస్ బడా నేత లవన్ పట్టా భూమి 20 ఏళ్ల క్రితం తీసుకున్న భూమి కొనుగోలు చెల్లుబాటు కాదు అని లోపలికి తీసుకోండి నేను మాట్లాడతా అని ఎద్దేవా చేశాడు అప్పటినుండి ఇప్పటివరకు యాదవ సంఘం నిర్మాణానికి టిఆర్ఎస్ బడా నేత అడ్డుపడుతూనే ఉన్నాడు తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కలెక్టర్ తో పర్మిషన్ తీసుకుని పని మొదలు పెడితే అదే టిఆర్ఎస్ బడా నేత మేము ఎవరి దగ్గర అయితే ల్యాండ్ తీసుకున్నాము వారిని మాపై వుసిగొలిపి యాదవులకు ఇక్కడ సంఘం నిర్మించడానికి వీలు కలగకుండా అందరం అడ్డుపడి వారిని సంఘం ఏకం కాకుండా చూడాలని అన్న బడనేత ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మాభూమిని మాకు ఇప్పించి సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం నాయకులు కోరారు స్థానిక ఎలక్షన్ల కన్నా ముందే మాకు భూమి పై సర్వ హక్కులు కల్పించి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు లేదంటే ధర్నాలు రాస్తా రోకోలు చేయడానికి మా యాదవ సంగం నాయకులు సిద్ధంగా ఉన్నారు ఎన్ని కేసులు పెట్టినా మా సభ్యులను ఏమీ ఇబ్బందులకు గురిచేసిన ప్రాణాలైనా ఇస్తాం కానీ మేము తీసుకున్న భూమిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు ప్రతి గ్రామం నుండి యాదవ సంఘం సభ్యులు డబ్బులు జమ చేసి ఆ భూమి యజమానికి డబ్బులు కట్టాం యజమానికి డబ్బులు కట్టిన కాగితాలు ఉన్నాయి మేము ఎవరిని మోసం చేసి తీసుకున్న భూమి కాదని మా యాదవుల కష్టార్జితంతో తీసుకున్నామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు సంఘ భవనానికి మంజూరు చేసి మేము కొనుగోలు చేసినటువంటి భూమిలో మాకు భవనం కట్టించి ఇవ్వాలని కోరారు యాదవులు ఏ ఒక్కరిని అవమానపరిచేలా కాకుండా అందరిలో ఒకరిలా కలిసి మెలిసి ఉండే మా సంఘం కావాలని గత ప్రభుత్వాల్లోని కొంతమంది బడా నేతలు మాపై కక్ష కట్టి మా సంఘ భవనానికి అడ్డుపడుతున్నారు ఓపిక ఉన్నంతవరకు సామరస్యంగా ఉంటాం మా భూమి మాకు కాకుండా చేస్తే స్థానిక ఎలక్షన్లలో కానీ ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లలో కానీ మా ఓట్లను బహిష్కరిస్తాం మాకు న్యాయం చేస్తేనే ఓట్లు వేస్తాం ఇది రాష్ట్ర కేంద్ర సర్కారులకు మేము చెప్పే మాట స్థానిక ఎలక్షన్ల కన్నా ముందు సంఘ భవనం కట్టించడానికి ఏ ప్రభుత్వం ఏ పార్టీ ముందుకు వస్తే వారికి మా మద్దతుని ఇస్తాం ఇదే మా యాదవుల మాట మాపై ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరిస్తాయా కక్ష సాధింపులతో విమర్శిస్తాయా వేచి చూస్తాం చరిత్రలో చూసుకున్నప్పటికీ యాదవులు మాట తప్పుడు మడమ తిప్పరు అంతే తప్ప మోసం చేసే తీరు యాదవులకు లేదు ఇది ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు గుర్తుంచుకోవాలి లేనియెడల రాష్ట్రంలో ఉన్న యాదవ సంఘాల నాయకులను ఏకం చేస్తూ ఉద్యమాలను చేపడతాం.

# ప్రతాప్ సింగారంలో హైడ్రా కూల్చి వేతలు

**మేడ్చల్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.24) జనసముద్రం న్యూస్**



పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారం సర్వేనెంబర్ 315,316,317 భవాని నగర్ ( బుచ్చిరెడ్డి లేవట్లో )శుక్రవారం రోజున హైడ్రా కూల్చివేతలు జరిపింది.మధుసూద న్ రెడ్డి 6.14 ఎకరాలలో కాంపౌండ్ వాల్ కట్టి ప్రజలకు సంబంధించిన 88 ప్లాట్లను అక్రమంగా ఆక్రమించారు.ప్లాట్ల యజమానుల ఫిర్యాదు మేరకు శుక్రవారం రోజున కాంపౌండ్ వాల్ ను హైడ్రా మరియు పోచారం మున్సిపాలిటీ సంయుక్తంగా అక్రమంగా నిర్మించిన కాంపౌండ్ వాల్ ని కూల్చి వేయడం జరిగింది.

# అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలి

- సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24**
మహబూబాబాద్ జిల్లా లో అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలి,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలనీ,సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్. అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత,లతో కలిసి జిల్లా లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ శాఖ అంగన్వాడి సిడిపిఓలు, సూపర్




వైజర్స్ , టీచర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (1435) అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, హెల్త్, శానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు, సిబ్బంది హాజరు శాతం పక్కాగా గమనించాలని సూచించారు, జిల్లాలో సామ్ (188), మామ్ (840) లపై దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పౌష్టిక ఆహారం అందించాలని, ఉదయం 9, 10, 11, గంటలకు షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ ద్వారా హాజరు వివరాలను పరిశీలించాలని ఆదేశించారు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ పథకాలపై రూపొందించే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారం కోడిగుడ్లు, బాలామృతం, రైస్, తదితర ఆహార పదార్థాలను పిల్లలు , గర్భిణీలు, బాలింతలకు క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. పిల్లలకు బేసిక్ లెర్నింగ్ ఎడ్యుకేషన్ను పూర్తిస్థాయిలో అందించాలని అందుకు టీచర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు, స్టడీ మెటీరియల్ పిల్లలకు పంపిణీ చేస్తూ ప్రాక్టికల్స్ విధానం ద్వారా వారి మేదస్సును వెలికితీయాలన్నారు. జిల్లా ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో కలిసి పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితులను షెడ్యూల్ ప్రకారం గమనిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు. హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని ఆయన సూచించారు. అంగన్వాడి సిడిపివోలు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పక్కాగా ప్రతి కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, శిరీష, ఎల్లమ్మ, నీలోఫర్, కమల, లక్ష్మి, డాక్టర్ ప్రత్యూష, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ సిటీ గా మనుకోటను తీర్చిదిద్దాలి.......

- మున్సిపాలిటీ అధికారులతో ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్
- అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తప్పవు.....

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24**
మహబూబాబాద్ మున్సిపాలిటీని క్లీన్ సిటీ గా రూపొందించడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యే డా"భూక్య మురళి నాయక్ అన్నారు... మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ లో ప్రతి ఒక్క వార్డు ప్రతి రోజు పరిశుభ్రంగా ఉండేలా పని చేయాలని అన్నారు. ప్రతి రోజు సేకరించిన చెత్తను కుప్పలు ,తెప్పలు గా పడేయవద్దని ఏ రోజు చెత్తను ఆ రోజు డంపింగ్ యార్డులో పడేయాలని ఆదేశించారు...అంతే కాకుండా మహబూబాబాద్ లో ప్లాస్టిక్ రహిత మనుకోటకై మున్సిపాలిటీ లో ప్లాస్టిక్ పై అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు... మున్సిపాలిటీలో ఇప్పటికే సిబ్బంది సరిపోవడం లేదు అని చెపుతూ ఒక్కొక్క అధికారి వారికి అసిస్టెంట్ లను నియమించుకుని పనులు చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని ఇక ముందు నుండి ఎవరు చేయాల్సి పనినే వారు నిర్వర్తించాలనీ ఈ సందర్భంగా హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ టోప్రో , కమిషనర్ రాజేందర్, డిఈ ఉపేందర్ మున్సిపల్ అధికారులు, తదిపరులు పాల్గొన్నారు





# జర్నలిస్టులకు బయటికి వెళ్లినప్పుడు అత్యంత గౌరవం ఉంటుంది.

- కానీ ఇంటి ఖర్చులు కూడా డబ్బులు లేని పరిస్థితిలో చాలామంది ఉంటారు.

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24**
టి యు డబ్ల్యూ జె ఐ జె యు ఆధ్వర్యంలో జర్నలిస్టుల మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ..జర్నలిస్టులకు బయటికి వెళ్లినప్పుడు అత్యంత గౌరవం ఉంటుంది. కానీ ఇంటి ఖర్చులు కూడా డబ్బులు లేని పరిస్థితిలో చాలామంది ఉంటారు. వెండి తెరమీద మెరుపుల జీవితాలు ఎలా కనిపిస్తాయో.. జర్నలిస్టుల జీవితాలు కూడా అంతే. వ్యవస్థను కాపాడటంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది. కలాన్ని నమ్ముకుని సమాజానికి ఏదో చేయాలని తపన ఉన్నవారుజర్నలిస్టులు. మేధాసంపత్తి కలవారు. చాలామంది పి హెచ్ డి లు, ఎం సి జె లు




చేసి ఈ వృత్తిని నమ్ముకొని ఉన్నారు. ఇంటిజాగ కావాలని కోరుతున్నారు. కానీ ప్రభుత్వాలు మాట ఇస్తున్నాయి తప్ప నిలబెట్టుకోవడం లేదు. నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చాము సంక్షేమం కోసం నిధులు కేటాయించాము... కానీ అది మూన్నాళ్ళ ముచ్చటే అయింది. జర్నలిస్టు హెల్త్ కార్డులు ఉన్నా వారికి వైద్య చికిత్స మాత్రం అందడం లేదు. ప్రభుత్వం వెంటనే సంపూర్ణ చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఈ వేదిక మీద నుండి డిమాండ్ చేస్తున్నా. ఇంటిలిజెన్స్ వ్యవస్థ కంటే ఎక్కువ సమాచారం మన జర్నలిస్టుల దగ్గర ఉంటుంది.. కానీ అవన్నీ వారు రాయడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పెడుతున్నారు.. కానీ ఆరోగ్య శ్రీ కోసం 1100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేక పోతున్నారు. జర్నలిస్టులు హెల్త్ కార్డులు పట్టుకుని హాస్పిటల్ కి వెళ్తే అవమానకరంగా బయటకి వెళ్లగొడుతున్నారు. ప్రభుత్వ సొమ్ము దోచుకొని పోయే వాళ్లు దోచుకుంటున్నారు.. ఈ పేద జర్నలిస్టులు ఇబ్బంది పడితే మంచిది కాదు. నాలుగవ స్థంభం అయిన జర్నలిస్టులు స్వేచ్ఛగా పనిచేసుకొనే పరిస్థితి కల్పించాలి. జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్ నిర్వహించిన లిఖిత డయాగ్నొస్టిక్స్ వారికి ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్ట్ నాయకులు విరాహత్ అలీ, మేకల సత్యనారాయణ, నరసింహ, శేఖర్, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, కార్పొరేటర్లు నరసింహ గుప్తా, వెంకటేశ్వర రెడ్డి, తోకల శ్రీనివాస రెడ్డి, బీజేపీ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ సతీష్....పోగొట్టుకున్న చరవాణి అప్పగింత.

**పినపాక,జన సముద్రం న్యూస్,అక్టోబర్ 24.**
ఓ వ్యక్తి తన చరవాణి ని పోగొట్టుకోగా దొరికిన వ్యక్తి తిరిగి అప్పగించటం జరిగింది. పినపాక మండల కేంద్రం లో వివాహ కార్యక్రమానికి బంధువులు శుక్రవారం హాజరయ్యారు. ఈ క్రమంలో పెళ్లి కొడుకును ఊరేగింపుగా తీసుకెళు న్న సందర్భంలో అనుకోకుండా బాలుడి చేతిలో ఉన్న సెల్ ఫోన్ జారీ కిందపడి పోవడం జరిగింది.చీకటి గా ఉండడంతో ఎవరు గమనించలేదు.ఆ సమయంలోనే ఏడుల్లా బయ్యారం క్రాస్ రోడ్డుకు చెందిన కోడిగుడ్ల వ్యాపారి సతీష్ కు దొరికింది. మానవత్వంతో ఆలోచించిన సతీష్ ... బాధిత వ్యక్తులు కాల్ చేయగానే వెంటనే స్పందించి తను ఉన్న చోటు తెలియజేశాడు. పినపాక దామోదర్ ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్ కి చరవాణి పోగొట్టుకున్న బాధిత వ్యక్తులు రాగా వారికి సతీష్ అప్పగించాడు.దాని విలువ సుమారు రూ.10 వేల పైన ఉంటుంది అని వారు చెప్పారు. ఈ సందర్భంగా సతీష్ కి బాధిత వ్యక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో ప్రతి పని చరవాణి ఆధారంగా నడుస్తుందని అన్నారు. తనకు దొరికిన చరవాణి బాధిత వ్యక్తులకు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.



# రామగూడ అమరుడు కామ్రేడ్ మున్నా ఏడవ వర్ధంతి ,

ఒంగోలు జిల్లా, ఆలకురపాడులో బంధుమిత్రుల సంఘం, అమరుల కుటుంబ సభ్యులు, గ్రామం లోని విప్లవాభిమానులు కలిసి అమర వీరులను స్మరించుకున్నారు మున్నా తండ్రి కామ్రేడ్ ఆర్కే రెండేళ్ల కింద అక్టోబర్ పద్నాలుగు నాడు అమరుడయ్యాడు అర్కే,శిరీషల ఒక్కగానొక్క బిడ్డ మున్నా శిరీష అక్టోబర్ నెలలో పుట్టెడు దుఃఖాన్ని నింపుకున్న గొంతుతో మీరేపుడొస్తారు అని సంఘాన్ని అడిగేది ఇప్పుడు అగొంతు పై రాజ్యం ఉక్కుపాదం మోపింది కొడుకు సమాధిని తాకకుండా స్తూపంపై పూలు వేసుకోకుండా జైల్లో బందించింది ఈఅయితేనేం ఇది ప్రజాయుద్ధం కదా పీడిత ప్రజలు అమరత్వాలను ఎత్తిపట్టి వీరగాథలను ఈగుండెలకు హత్తుకుంటారు కదా ఇది పోరాట పరంపర ఈ ఊరి దళితవాడలో పుట్టిన ముగ్గురు పిల్లలు జయ్ కుమార్,దత్తాత్రేయ, మున్నా చిరుప్రాయంలోనే అమరులయ్యారు ఈ ఊరిలోకి వచ్చి ఈ మట్టి మనుషుల్లో కలిసి



తిరిగిన విప్లవకారులు ఎంతోమంది అమరులయ్యారు వారిలో కామ్రేడ్ శేషప్రసాద్, కామ్రేడ్ ఆర్కే ఆ ఊరిలో ముఖ్యంగా అక్కడి దళిత వాడల్లోని ప్రతి ఇంటిలో సజీవజ్ఞాపకంగా మిగిలిపోయారు ఆర్కే దళితవాడ అల్లుడిగా ఆ ఊరి బిడ్డ శిరిషను ప్రేమిచి ఆరాధించిన అమరప్రేమికుడిగా నిలిచిపోయాడు శిరీష,రామకృష్ణలు విప్లవంలో కలిసి, విప్లవంతో నడిచి, విప్లవ జీవితమే గడిపిన అద్భుతమైన ప్రేమికులు ఇలాంటి పోరాట గాథలు చివరికి విషాదంగా ముగిసిన ఎంతో స్ఫూర్తిదాయకంగా చరిత్రలో నిలిచిపోతాయి జోహార్లు ఆలకూరపాడు అమరులకు జోహార్లు రామ గూడ అమరులకు విప్లవానికి సానుభూతిపరులు గుండె భారంతో బాధపడుతూ జోహార్లు తెలుపుతున్న వైనం ఇలాంటి గొప్పతనం గొప్ప వీరులుగా నిలిచే చిరకాలం పేర్లు ఉంటాయి చరిత్ర ఉన్నంతకాలం మీ పేరు చెప్పుకుంటారు పీడిత తాడిత ప్రజలు అణగారిన జనాలు అనుచబడ్డ అక్కలు పెత్తందార్ల కింద అలిగిపోతున్నటువంటి వారు ఇకనైనా మేల్కొనండి, అంటూ జోహార్లు తెలిపిన అమరవీరుల కుటుంబాలు బంధుమిత్రుల సంఘం నాయకులు పాల్గొన్నారు,

**మీ జర్నలిస్ట్ ,**
**రెడ్డిమల్ల సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా.**

# జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

**జన సముద్రం న్యూస్ : అక్టోబర్ 24 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి మీటింగ్ హాల్లో శుక్రవారం రోజు జిల్లా పంచాయతీ అధికారి అధ్యక్షతన, బిల్ కలెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు మండల పంచాయతీ అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో టాక్స్ కలెక్షన్, సానిటేషన్, విజిబుల్ క్లీన్లినెస్, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీనింగ్, సేగ్రిగేషణ్ షెడ్ నిర్వహణ, ఫాగింగ్, సిటిజెన్ సర్వీసెస్, ట్రేడ్ లైసెన్సుల క్లియరెన్స్, డ్రింకింగ్ వాటర్ ఇష్యూస్, క్లోరినేషన్, రికార్డుల నవీకరణ, డిఎస్ ఆర్ , ఏ పి పి వినియోగం పిఎం ఏవై(జి) వంటి అంశాలపై చర్చించబడింది. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ, అధికారులు గ్రామ స్థాయిలో శుభ్రత,వంద శాతం పన్నుల వసూళు , ప్రజా సేవల అందజేతలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే పై ఎజెండా అంశాల అమలులో ఏ నిర్లక్ష్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని చెప్పటం జరిగింది. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారులు పెద్దపల్లి మంథని, ఈఈ హౌసింగ్ ఈఈ మిషన్ భగీరథ పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు : సిఐ వెంకటేశ్వరరావు

**పినపాక, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 24.**
డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే మన అందరి ప్రధాన లక్ష్యమని సీఐ వెంకటేశ్వర రావు అన్నారు. పినపాక మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులతో ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాలతో గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని సీఐ తెలిపారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు, యువత తమ పరిసరాలలో, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌రహిత సమాజంతో మన జిల్లా మొదటి స్థానంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది, కాలేజీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# అమ్మ" సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ.

**కరకగూడెం, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 24.**
కరకగూడెం మండలం,అశ్వారావుపాడు గోత్తి కోయ గ్రామంలో సరస్వతి విద్య పీఠం ఆధ్వర్యం లో నడిచే పాఠశాలలో ఉపాధ్యాయుల చేతుల మీదుగా పిల్లలకు విద్యా సామగ్రి విద్యార్థులకు అందించడం జరిగింది. అమ్మ సంస్థ ఫౌండర్ కరకగూడెం గ్రామ నివాసి అండెం యాకన్న సహాయంతో జరిగిన ఈ కార్యక్రమంలో అండెం.యాకన్న మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని ఈ దశలో ఉన్నత లక్ష్యాలను చదువు పరంగా ఎంచుకొని వాటి సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్క విద్యార్థి శ్రమిస్తే ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం కచ్చితంగా ఉంటుందని, ఈ మేరకు విద్యాభివృద్ధికి తన వంతు సహకారం



అందిస్తున్నట్లు తెలిపారు.. విద్యార్థులు మంచి క్రమశిక్షణగా చదవాలని, ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలను ఉపయోగించి పిల్లలు ఉపాధ్యాయ సేవలను పొందాలని కోరారు.చదువే అన్ని%శీ%టికి మూలమని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ సంస్థ ఫౌండర్ అండెం యాకన్న, ఉపాధ్యాయులు రోజా రాణి, నాగమణి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ముదిరాజ్ లకు అధిక ప్రాధాన్యత - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

- ముదిరాజ్ భవన నిర్మాణనికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రివర్యులు వాకటి శ్రీహరి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**నియెజకవర్గ యువతకు క్రికెట్ కిట్స్ పంపీణీ**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (అక్టోబర్ 25)**

తాండూర్ పట్టణంలోని బైపాస్ రోడ్ సమీపంలో రూ.50 లక్షల వ్యయంతో ముదిరాజ్ భవన నిర్మాణ,శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్య సంపద, క్రీడలు,యువజన సేవలు మంత్రివర్యులు వాకటి శ్రీహరి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,మరియు ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఈ సంధర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతు తాండూర్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేసి చూపిస్తామని తేలిపారు.ముదిరాజ్ భవన నిర్మాణానికి పూర్తి సహాకారం అందిస్తామని తేలిపారు.యుతకు స్వయం ఉపాధి కోసం సెట్విన్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని పెర్కొన్నారు.తాండూర్ లో మైదానం (అవుట్‌డోర్ క్రీడా స్టేడియం) నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయిస్తామని తేలిపారు.యువత చెడు వ్యసనాలు వదిలి,మైదానం బాట పట్టాలని సూచించారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ గడ్డపై ఏ ప్రాంతంలో అడుగుపెట్టిన,పోరాట స్పూర్తి,సాంస్కృతి సంప్రదాయాలు, ఉద్యమ చరిత్రలు స్వాగతం చెబుతాయ ని తెలిపారు.తెలంగాణలో మరియు తాండూర్ లో బీసీలలో సంఖ్యాపరంగా అధికులైన ముదిరాజులు,2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో ముదిరాజుల పాత్ర



కీలకమని పెర్కొన్నారు.తాండూరు ఎమ్మెల్యేగా నా గెలుపే దానికి నిదర్శనం అని అన్నారు. 2023 నవంబర్ 24న వందలాది మంది ముదిరాజ్ బిడ్డలందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కదంతొక్కి నాకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే తాండూర్ నియోజకవర్గంలో ముదిరాజ్ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని,ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ముదిరాజ్ భవన్ కు శంకుస్థాపన చేసుకున్నాం అని అన్నారు.ఇది కేవలం ఒక్క ముదిరాజ్ భవన్ శంకుస్థాపన మాత్రమే కాదని భవిషత్తులో ఈ భవనం ముదిరాజ్ ల ఆత్మగౌరవానికి ప్రతిక కావాలని, జనాభాలో సగభాగం ఉన్న బీసీలు,బీసీలలో అధిక భాగం ఉన్న ముదిరాజ్ లు విద్య, ఉద్యోగాలు, రాజ్యాధికారం కోసం బీసీ, ముదిరాజ్ సంఘాలు ఉద్యమాలు చేస్తూనే వస్తున్నాయ ని తెలిపారు.కానీ గత ప్రభుత్వాలు బీసీలను, ముదిరాజ్ లను పట్టించుకోలేద ని అన్నారు.ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో పదేళ్ళ కాలంలో ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేకపోయారని అన్నారు.పదేళ్ళ పాలన ఫామ్ హౌస్ కే పరిమితం అయిందని తేలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అనే పద్దతిలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ వర్గం నుండి శ్రీహరికు మంత్రి పదవి, మన నియోజకవర్గం నుండి రమేష్ మహారాజ్ కి కార్పోరేషన్ మెంబర్,పార్టీ పరంగా అనిల్ కు



యూత్ ప్రెసిడెంట్ గా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించడం జరిగిందని తేలిపారు.గత ప్రభుత్వా హాయంలో అభివృద్ధి అంటే తెల్ల కాగితాలకే పరిమితం అయ్యిందని ఎద్దేవా చేసారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి మీ కళ్ళ ముందు కనిపిస్తుందని, ఇప్పుడు మన సభ స్థలం ముదిరాజ్ లకు,దీని ప్రక్కన యాదవ కుర్వ సోదరులకు స్థలన్ని కేటాయించడం జరిగిందని పెర్కొన్నారు. తాండూర్ మెకానిక్ అసోసియేషన్ వాళ్ళ చిరకాల స్వప్నం అయిన ఆటో నగర్ ఏర్పాటు చేయడం జరిగిందని తేలిపారు.గత ప్రభుత్వ హాయంలో మంజూరైన బైపాస్ రోడ్ నత్తనడకన పనులు ఆగిపోవడం జరిగిందని,మళ్ళీ మన ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత బైపాస్ రోడ్ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో రూ.108 కోట్ల రూపాయలు మంజూరు చెయ్యడం జరిగిందని తేలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో %ూజ% సెంటర్ ను ప్రారంభించుకోవడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి,మత్స్య కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడు రమేష్ మహరాజ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్,ఎఎమ్‌సి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాలా, బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్,సీనియర్ నాయకులు, యువనాయకులు తధితరులు పాల్గొన్నారు.

# శరీరమే కాదు.. మీ మనసూ జాగ్రత్త



బలంగా ఉండడమంటే మీ భావోద్వేగాలను అణిచివేయడం కాదు వాటిని అంగీకరించి ధైర్యంగా ఉండడమే అంటోంది బాలీవుడ్ నటి సారా అలీఖాన్. అంతేకాదు చిత్రపరిశ్రమలో ఒత్తిళ్ల మధ్య ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో.. అలానే మనసుని జాగ్రత్తగా చూసుకోవడం అంతే ముఖ్యమంటోంది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సారా మానసిక ఆరోగ్యం గురించి పలు విశేషాల్ని పంచుకుంది.“బలం అంటే మీ భావోద్వేగాలను అణిచివేయడం కాదు, వాటిని అంగీకరించే ధైర్యం కలిగి ఉండటం అని నేను నమ్ముతాను. బాలీవుడ్ పరిశ్రమలో ఒత్తిళ్లు తీవ్రంగా ఉంటాయి. కొన్నిసార్లు బలంగా ఉండడానికి ప్రతీది మనమే స్వతహాగా చేయాలనుకుంటాం. కానీ అలా అనిపించినంత సులభం కాదు చేయడం. అలాంటి సందర్భాలలో శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో.. మనసుని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని నేను బాల్యం నుంచే గ్రహించాను”.

**చిన్న విషయాలూ ముఖ్యమే**

“చికిత్స అనేది మానసిక ఆరోగ్య బలహీనతకు సంకేతం కాదు. అది మానసిక వృద్ధికి, స్వీయ అవగాహనకు, మీరు నిజంగానే ఆరోగ్యంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి ఉపయోగపడే సాధనం. నేను ఒకప్పుడు చుట్టూ జరుగుతున్న ప్రతిదానితోనూ ఉక్కిరిబిక్కిరి అయ్యేదానిని. ఆ దశలోనే అమ్మతో సమయం గడపడం, జీవితంలో చిరునవ్వులు పంచే చిన్న విషయాలు కూడా ఎంత ముఖ్యమో గ్రహించాను. ఆ చిన్న చిన్న విషయాలే నన్ను నేను తెలుసుకుని.. తిరిగి పొందేలా సహాయపడ్డాయి”.

**మానసిక ఆరోగ్యంపై చర్చ జరిగితేనే..!**

“నేటి యువత మానసిక శ్రేయస్సు గురించి మాట్లాడడానికి ఆసక్తి చూపడం సంతోషంగా ఉంది. కానీ వాళ్లు చికిత్స తీసుకోవడానికి మాత్రం ఆలోచిస్తున్నారు. ఈ అంతరాన్ని తగ్గించడానికి మనం శారీరక ఆరోగ్యం గురించి మాట్లాడినట్లే మానసిక శ్రేయస్సు గురించి కూడా చర్చించాలి. దానికి అవగాహన కల్పించడం ముఖ్యం. ఇలాంటి ట్రీట్‌మెంట్‌ని బహిరంగంగా చర్చించినప్పుడు అది సాధారణ సమస్యలానే తర్వాత ఏం జరుగుతుందో అనే భయాన్ని తొలగించడానికి సహాయపడుతుంది”.



# ‘కాంతార 1’ రికార్డు..

## ప్రశంసలు కురిపించిన అల్లు అర్జున్

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన ‘కాంతార చాప్టర్ 1’ రికార్డులు సృష్టిస్తూనే ఉంది. తాజాగా మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రం ఇప్పటి వరకూ రూ.818 కోట్లు వసూళ్లు చేసినట్లు తాజాగా చిత్రబృందం వెల్లడించింది. దీంతో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ‘కాంతార చాప్టర్ 1’ రికార్డు నెలకొల్పింది. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.100 కోట్లు సాధించిన రెండో డబ్బింగ్ సినిమాగానూ నిలిచింది.ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ఈ చిత్రబృందాన్ని అభినందించారు. ఇది వన్‌మ్యాన్ షో అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. “కాంతార చూసి ఆశ్చర్యపోయాను. రైటర్‌గా, దర్శకుడిగా, హీరోగా రిషబ్ అన్నింట్లోనూ తన బెస్ట్ ఇచ్చారు. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారు. సాంకేతిక బృందం పనితీరు ప్రతి సన్నివేశంలోనూ కనిపించింది. ఇంత గొప్ప సినిమాను నిర్మించినందుకు హొంబలే ఫిల్మ్స్‌కు అభినందనలు” అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌కు రిషబ్ స్పందిస్తూ బన్నికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.24) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–**

పేదవాడి సొంతింటి కలను నిజం చేసే విధంగా తమ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లతో సామాన్య ప్రజల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపురం,లింగపురంలలో ఇందిరమ్మ ఇళ్లను మేడ్చల్ మాజి ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్



రెడ్డి,మేడ్చల్ మాజీ జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్ర రెడ్డిలతో కలిసి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో పేద,మధ్యతరగతి ప్రజలను తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను నిజం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,ఘట్ కేసర్ మున్సిపల్ మాజీ



ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, రేవంతన్న సైన్యం టీమ్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల్ కుమార్ యాదవ్,పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచులు రూప్సింగ్ నాయక్,అబ్బసాని యాదగిరి యాదవ్,గోపాల్ రెడ్డి,వెంకటేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్-రాజమౌళి మూవీ..

## అప్‌డేట్ పంచుకున్న కాల భైరవ

SSMB 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన ‘మోగ్లీ’ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. “నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. SSMB 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా” అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**నవంబరు కోసం ఎదురు చూపులు..**

ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే



అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.

# కొకైన్ అక్రమ రవాణా.. నటులకు ఈడీ సమన్లు

కొకైన్ అక్రమ రవాణాకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో తమిళ నటుడు శ్రీకాంత్ అలియాస్ శ్రీరామ్, కృష్ణలకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ కేసులో అక్టోబరు 27న శ్రీకాంత్, 28న కృష్ణ విచారణకు హాజరుకావాలని ఆదేశిస్తూ సమన్లు జారీ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం వెల్లడించారు. మాదకద్రవ్యాల రవాణాకు సంబంధించి ఈ ఏడాది జూన్‌లో చెన్నై పోలీసులు వీరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీని ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఇందులో భాగంగానే శ్రీకాంత్, కృష్ణ వాంగ్మూలాలను నమోదు చేయనున్నట్లు అధికారులు



వెల్లడించారు.నార్కోటిక్ పరీక్షల్లో పాజిటివ్ రావడంతో శ్రీకాంత్‌ను చెన్నై పోలీసులు జూన్‌లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో నటుడు దాదాపు రూ.4.50 లక్షలు అనుమానాస్పద లావాదేవీలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. అతడు 40 సార్లు కొకైన్ కొన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అన్నాడీఎంకే ఐటీ వింగ్ మాజీ నేత ప్రసాద్ అరెస్టుతో నటుడు శ్రీకాంత్ పేరు బయటకు వచ్చింది. ఓ పబ్‌లో ప్రసాద్ ఘర్షణకు దిగగా పోలీసులు అదుపులోకి తీసుకొని, విచారించారు. ఆ క్రమంలో డ్రగ్స్ వ్యవహారం బయటపడింది. ప్రస్తుతం శ్రీకాంత్ బెయిల్‌పై బయటకు వచ్చాడు.

# రిటైర్డ్ ప్రొఫెసర్ యార్లగడ్డ వీరభద్రరావు మరణం బాధాకరం : ఎమ్మెల్యే వెంకట్రావ్

గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 24

కొన్ని వేల మంది భావి భారత పౌరులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో రిటైర్డ్ ప్రొఫెసర్ యార్లగడ్డ వీరభద్ర రావు కృషి మరువలేనిదని, ఆయన మరణం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. విజయవాడ లయోలా కళాశాల రిటైర్డ్ గణిత ప్రొఫెసర్ డాక్టర్ యార్లగడ్డ వీరభద్రరావు(92) వృద్ధాప్యం తో శుక్రవారం ఉదయం మృతి చెందారు. తనకు పెదనాన్న వరుసైన వీరభద్రరావు మరణ వార్తను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు కుటుంబంతో సహా బెంజ్ సర్కిల్ సమీపంలోని వీరభద్రరావు నివాసానికి వెళ్లి మాస్టారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రరావుతో తనకు గల అనుబంధాన్ని ఎమ్మెల్యే వెంకట్రావ్ గుర్తు చేసుకున్నారు. గణితాన్ని ఎంతో నేర్పుగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆయన బోధన సాగేదన్నారు. ఆయన వద్ద చదువుకున్న ఎందరో



విద్యార్థులు నేడు, దేశ విదేశాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. వీరభద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరభద్రరావు చివరికోరిక మేరకు ఆయన భౌతికయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం పిన్నమనేని వైద్య కళాశాలకు అందజేశారు. ఇది ఇలా ఉండగా వీరభద్ర సోదరుడు రాజగోపాల్ రావు 1985లో టిడిపి అభ్యర్థిగా వంగవీటి రంగా పై పోటీ చేసి రెండు వేల పైచిలుకు ఓట్ల తేడాతో



ఓటమిపాలయ్యారు.

రాజగోపాల్ రావు సతీమణి డాక్టర్ సీతారత్నం విజయవాడలోప్రముఖ గైనకాలజిస్ట్ గా పేరొందారు.

పమిడిముక్కల మండలం, పెనుమత్సలో జన్మించిన వీరభద్రరావు, ఆయన సోదరుడు ఇద్దరూ బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి

లైయోలా కళాశాలలో అధ్యాపకులు గా పనిచేసి విద్యార్థులకు తమ సేవలను అందించారు.

# తేనెటీగల దాడి 15 మంది పత్తి కూలీలకు తీవ్ర గాయాలు

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 24



కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దాదాపు 15 మంది పత్తి కూలీలపై తేనెటీగలు ఒకేసారి దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యారు

ఈ ఘటన కనగర్తి సుద్దాల మధ్య జరిగింది వివరాల్లోకి వెళ్తే వెంకట్రావుపేట గ్రామానికి చెందిన 15 మంది కూలీలు ఉదయం పత్తి చేనులో పని చేస్తుండగా సమీపంలోని తేనెపట్టు నుంచి ఒక్కసారిగా తేనెటీగల గుంపు వారిపై దాడి చేసింది తేనెటీగల దాడి తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు భయంతో పరుగులు తీశారు దాడిలో పలువురు కూలీలు స్పృహ కోల్పోయారు మరికొందరు తేనెటీగల కుట్టడంతో నొప్పితో రోదిస్తూ కనిపించారు కూలీల ఆర్తనాదాలు విన్న స్థానికులు చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు వారి సహాయంతో గాయపడిన కూలీలను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు ఒకేసారి ఇంతమంది కూలీలపై తేనెటీగలు దాడి చేయడం స్థానికంగా ఆందోళన కలిగించింది సకాలంలో స్థానికులు స్పందించడం వల్ల పెను ప్రమాదం తప్పింది కూలీలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# లైన్స్ క్లబ్, మారుతి నర్సింగ్ కాలేజ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆస్పత్రి, జీయర్ మఠం భద్రాచలం స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు.





జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24 బ్యూరో చీఫ్ , భద్రాచలం

లైన్స్ క్లబ్, మారుతి నర్సింగ్ కాలేజ్, రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం & ఎం.ఎన్. జె క్యాన్సర్ హాస్పటల్, పుష్పగిరి కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరంలో భద్రాచలం మారుతి నర్సింగ్ కాలేజీలో వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 600 మంది పేషంట్లకు పుష్పగిరి కంటి హాస్పటల్ సికింద్రాబాద్లో కంటి ఆపరేషన్లు దఫాల వారీగా చేయించడం జరిగింది. 20 25 సంవత్సరంలో చివరి క్యాంపుగా 45మంది కి పైగా కంటి ఆపరేషన్లు చేయించు కొనే వారిని శుక్రవారం వాహనాలలో పుష్పగిరి కంటి ఆస్పటల్ కుతరలించడంజరిగిం ది. మారుతి నర్సింగ్ కాలేజీ వద్ద నుండి బయలుదేరిన ఈ వాహనాలకు డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, ఐటిసి బిపిఎల్ కంట్రాక్టర్ పాకాల. దుర్గాప్రసాద్,గోళ్ల.భూపతిరావు,ఎల్.ఎం.బిసూర్యనారాయణ,వాహనాలకుజండాఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు.

ఉచితకంటి ఆపరేషన్ల నిర్వాహకులకు పేషెంట్లు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 9వ రోజు అన్నదానం సందర్భంగా కొవ్వూరి రామచంద్రారెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతం దంపతులు చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం





జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:24

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.9వరోజు అన్నదానం సందర్భంగా కొవ్వూరి రామచంద్రారెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతం దంపతులు వారి కుమారుడు పవన్ సాయి కుమార్ రెడ్డి స్వామి మరియు వారి కుటుంబసభ్యులు,స్వాములుకిఅన్నదానంజరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ అన్నదానంలో సుమారుగా 120 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు.

అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయఅభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# రిజర్వే,ఫారెస్ట్ భూములకూ జిరాయితి పట్టాలు పట్టాలుమంజూరు.చేసిన రెవిన్యూ అధికారులు

- ఆర్డీఓకివినతిఇచ్చినగిరిజన మండలప్రధానకార్యదర్శి సాగినచిన్నయ్య పడాల్
- రిజర్వేఫారెస్ట్ భూములకూ జీరాతి పట్టాలు ఇవ్వటం తప్పు అంటున్న, ఆర్డీఓ

జనసముద్రంన్యూస్,అక్టోబర్, తేది 24

సమగ్ర విచారణ జరిపించి సాగులో ఉన్న ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో ఆర్టీవో కి వినతి పత్రం ఇచ్చిన ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి. మాట్లాడుతూ. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడు పల్లి పంచాయతీ వాము గడ్డ గ్రామంలో రిజర్ ఫారెస్ట్ భూములు ఉన్నందున గత 50 సంవత్సరాల క్రితం నుండి గిరిజనులు పోడు వ్యవసాయం సాగు చేస్తున్నారు సాగులో ఉన్న గిరిజనులకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు అటవీ హక్కులచట్టం ప్రకారం 2006 కు ముందు గిరిజనులు వ్యవసాయం చేస్తున్న ఫారెస్ట్ భూములకు ఆర్వో ఎఫ్ ర్ పట్టాలు మంజూరు చేసి ఉండాలి కానీ 1998 సంవత్సరం 51 మంది ఆదివాసి గిరిజన రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూములను రిజర్ ఫారెస్ట్ భూములను రెవెన్యూ భూమిగా గుర్తించి జురాయితి పట్టాలు 19 98 సంవత్సరంలో




చింతపల్లి మండల రెవెన్యూ అధికారి సంతకాలు పెట్టి 51 మంది ఆదివాసి గిరిజన రైతులకు జిరాయితి పట్టాలు ఇచ్చి ఉన్నారని అన్నారు

ఈ మధ్యకాలంలో రైతు భరోసా అన్న దాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న డబ్బులు రాకపోవడంతో కొంతమంది రైతులు పాడేరు జిల్లా కలెక్టర్ వారికి గత గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా బండారం బయటపడిందని అన్నారు రిజర్వే ఫారెస్ట్ భూములనుజిరాయితి పట్టాలు ఇచ్చిన అధికారులపై చర్య తీసుకుని ఇప్పటికైనా రిజర్వే ఫారెస్ట్ భూములను సర్వే చేసి ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చారు ఆర్డీవో సానుకూలంగా స్పందించి ఆర్వో ఎఫ్ ఫర్ పట్టాలు ఇస్తామని కొంత టైం పడుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో . వంతల సత్తిబాబు. కిల్లో సైతాన్య. వంతల దామోదర్. కీల్లో త్రినాధ్. వంతల సీతారాం తదితరులు పాల్గొన్నారు

# నూతన సీఐ కి అభినందనలు తెలిపిన బత్తుల బాబురావు

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 24.




మాచర్ల పట్టణానికి నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణకి జనసేన పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు ,హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలియజేశారు .

పదవిలో ఆయన సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాం. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సమస్యల పట్ల మానవతా దృక్పథంతో స్పందించాలని కోరుతున్నాము. పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలకున్న గౌరవాన్ని మరింత పెంచే విధంగా, చట్టం అందరికీ సమానమనే స్ఫూర్తితో చేయాలని, జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుంటుంది కాబట్టి, మాచర్ల పట్టణానికి, ప్రజలకు మేలు జరిగే ఏ కార్యక్రమానికైనా జనసేన పార్టీ నాయకులుగా,న్యాయవాదిగా మా పూర్తి సహకారం పోలీసు విభాగానికి ఎల్లప్పుడూ అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

# పోరాడి విజయం సాధించిన ఆసుపత్రిశానిటేషన్, కార్మికులు



జన సముద్రం న్యూస్,అక్టోబర్, తేది 24

అల్లూరి జిల్లా, చింత పల్లి లోమూడు రోజులపాటు జరిగిన సమ్మెలో మూడవరోజు సాయంకాలం, నిమ్మరసం ఇచ్చి సమ్మె, దీక్షను విరమింప చేసిన సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్, ఇదే కృషి పట్టుదలతో హామీలు అమలు కోసం సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు, గత కాంట్రాక్టు చేసిన తప్పిదం వల్ల ఈపీఎఫ్ ఈఎస్ఐ డిసెంబర్ లోగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని, పెండింగ్ బకాయి పడ్డ వేతనాలు, వారంలోగా ఒక నెల జీతం ఇస్తానని హామీ ఇచ్చారని, మిగిలిన జీతాలు ఇవ్వడానికి సిద్ధపడ్డారని అన్నారు, ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, రామారావు ఈశ్వరరావు, గిరిబాబు గున్నమ్మ, రాములమ్మ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని బాలిక ఆత్మహత్య..



జనసముద్రం న్యూస్, హుజురాబాద్ అక్టోబర్ 24

భీమదేవరపల్లి మండలంలోని వంగర పీవీ రంగారావు గురుకులంలో బాలిక ఆత్మహత్య చేసుకుంది..పదవ తరగతి చదువుతున్న వనం శ్రీ వర్ష గురుకులంలోని డార్మెంటరీలో శుక్రవారం ఉదయం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.బాలిక హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన వనం తిరుపతి కూతురు గా తెలుస్తుంది.. పండుగ సెలవులకు ఇంటికి వచ్చి శుక్రవారం తిరిగి స్కూలుకు వచ్చినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది..

# వంగర గురుకుల పాఠశాల విద్యార్థి ఆత్మహత్య ఘటనపై విచారణకు ఆదేశించిన పొన్నం ప్రభాకర్

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్ 24



హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పీవీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని శ్రీ వర్షిణి ఆత్మహత్య ఘటన పై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిణి ఆత్మహత్య పై హనుమకొండ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శ్రీ వర్షిణి ఆత్మహత్య ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మొక్కల నాటడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

కుందుర్పి, అక్టోబర్ 24 జనసముద్రం న్యూస్:

మొక్కలును నాటడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వక్తలు ప్రజలకు పిలుపునిచ్చారు

శుక్రవారంఅంతర్జాతీయ పర్యావరణ చర్య దినోత్సవం సందర్భంగా సే ట్రీస్ , ఇన్ఫోసిస్ వారి సహకారంతో కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో దాదాపుగా పదివేల మొక్కలను కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా నాటించారు..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సే ట్రీస్ ప్రతినిధి శ్రవణ్ కుమార్ ,మండల అగ్రికల్చర్ అధికారి గౌసియా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

శ్రవణ్ కుమార్ మండల హర్టికల్ అధికారులు మాట్లాడుతూ ప్రపంచంలో పర్యావరణం పరిరక్షణ చర్య దినోత్సవ భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వామ్యం కావాలి కోరారు.

అదేవిధంగా పర్యావరణను పరిరక్షించే విధంగా




మన వంతు ప్రయత్నం చేయాలని తెలిపారు.

అధికారినిమాట్లాడుతూఉచిత మొక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణను కాపాడాలని సూచించారు.

ప్రభుత్వం నుండి అనేకమైన సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సీఈవో నరసింమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా లక్ష మొక్కలను రైతులకు ఉచితంగా అందించామని , నేడు ఒక్కరోజే దాదాపు పదివేల మొక్కలను నాటించారు.

ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు లోకేష్. నాగభూషణ. హనుమప్ప అశోక్ , రైతులు పాల్గొన్నారు.

# మధిర ఎస్సీ కాలనీ చెందిన యువతి మనస్థాపనతో పురుగుల మందు త్రాగి ఆత్మహత్యయత్నం



జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన యువతి కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం చేసింది. కోట అర్చన అనే యువతి ఆర్థిక సమస్యల కారణంగా తలెత్తిన వివాదం తో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా కుటుంబ సభ్యులు గమనించి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

# మనసెరిగిన మారాజుకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 24**

చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతకు ఘన సన్మానం చేసిన కూటమి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్ గా ఎన్నికైన నియోజకవర్గం ముద్దుబిడ్డ,నియోజకవర్గ ఆప్తులు,పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,యంగ్ అండ్ డైనమిక్ లీడర్,అభివృద్ధి ప్రదాత,చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అభినందనలు తెలిపిన చింతలపూడి నియోజకవర్గ కూటమి నాయకులు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్చార్జిగా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ నియామకం

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు గారిని జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్చార్జిగా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెలజితేందర్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించడం జరిగింది.

ఈ నియమాకానికి ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విశ్వనాథన్ గారు అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి జూబ్లీహిల్స్ పొన్నంప్రభాకర్ గార్ల ఆదేశానుసారం ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సేవాదళ్ కార్యకర్తలను సమన్వాయం చేసుకొని జూబ్లీహిల్స్ డివిజన్లో ఇంటింటా తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక ఓట్లు తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ





జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి అత్యధిక మెజార్టీ గెలవడం ఖాయమని పిట్టల బాలరాజు అన్నారు నియమాకానికి సహకరించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# నాగిరెడ్డి గూడెం లో ఎక్సైంజ్ వారు దాడులు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 24**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ,ఏలూరు, శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు . కె.వి. ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం గ్రామం లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వాడిత్య జయ అను మహిళ వద్ద నుండి (02) లీటరు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , ఆమె ను అదుపులోకి తీసుకుని , ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది .

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు లు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!

# కుడములూరు మునక గ్రామాన్ని పరిశీలించిన డిటి అంజనా గౌరీ

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ , అక్టోబర్ 24:**

ఒంటిమిట్ట మండలం మునక గ్రామమైన కుడుమలూరు ను డిప్యూటీ తాసిల్దార్ అంజనా గౌరి శుక్రవారం పరిశీలించారు.

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నానది పరివాహకం గ్రామాలైన పెన్న పేరూరు గొల్లపల్లెసోమశిల మునక గ్రామమైన కుడుమలూరుగ్రామాలనుసందర్శించినట్లుడిటి తెలిపారు. పెన్నా పరివాహ గ్రామాలు మునక గ్రామాలకు ఎలాంటి ఉప్పు లేదన్నారు కేవలం 3.5 ఎకరాల్లో వరి పంట మునిగిందన్నారు .ఈ పర్యటనలో ఆర్ ఐ భాస్కర్ రెడ్డి వీఆర్వో అంజి పాల్గొన్నారు

# కిరణ్ కుమార్ రెడ్డి కూతురు మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న హరితమ్మ, మరియు మౌర్య రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24**

శుక్రవారం రోజు సాయంత్రం మండలంలోని గుట్టపల్లి దగ్గర గల శతమానం భవతి కళ్యాణ మండపంలో జరిగిన విద్యుత్ కాంట్రాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి కుమార్తె చి,,మన్విక మొదటి సంవత్సరం పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆశీర్వదించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ మరియు వారి మేనల్లుడు టిడిపి యువ నాయకుడు మౌర్య రెడ్డి ..

ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..



# ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్బంగా మొక్కలు నాటే కార్యక్రమం




**గాలివీడు జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24**

గాలివీడు మండలం తలముడిపి గ్రామ పంచాయతీలో శుక్రవారం నాడు ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా రెడ్స్ మరియు సేత్రీ సంస్థ తరపున మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు

ఈ సందర్భంగా రైతు గండికోట బయ్యా రెడ్డి పొలములో సుమారు 5ఎకరాలకు నిమ్మ, మహాగని, ఎర్రచందనం, టెంకాయ 1,034 మొక్కలను నాటించడం జరిగింది అదేవిదంగా పద్మావతి, రవీంద్ర రెడ్డి అనే రైతులకు సన్మానించారు,ఇంతటి నాన్యమైన మొక్కలు ఉచితముగా ఇచ్చిన రెడ్స్ మరియు సేత్రీ సంస్థకు రైతు భయ్యా రెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు,

ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామపెద్దలు, రెడ్ సంస్థ ఎఫ్ సి భారతమ్మలు పాల్గొన్నారు.

# కులధృవీకరణపత్రాలను రద్దుచేసి,బాధ్యులపై చర్యలు, తీసుకోండి ఆదివాసీపార్టీ



**జనసముద్రం న్యూస్,అక్టోబర్, తేది 24**

ఎస్టీ వాల్మీకి ఉపజాతి పేరుతో గిరిజనేతరులకు జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేసి,బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం గొందిపాకల పంచాయితీలో గల గొందిపాకలు, సమగిరి గ్రామాల నుండి చింతపల్లి జ్యోత్స్న ప్రియ,చింతపల్లి రాంబాబు,దుమ్ముల అనిత కుమారి,దుమ్ముల మధుబాబు అనే వారు గిరిజన జాతికి చెందిన వాల్మీకి ఉపజాతి పేరుతో గిరిజన కుల ధృవీకరణ పత్రాలు పొందారు.సదరు చింతపల్లి మండలం,గొందిపాకలు పంచాయతీ పరిధిలోని ఒక్క గ్రామంలో తప్పా మిగత ఏ గ్రామంలో కూడా గిరిజన వాల్మీకి ఉపజాతి లేదు మరియు చింతపల్లి, దుమ్ముల అనే ఇంటి పేర్లు వాల్మీకి ఉపజాతిలోనే కాకుండా ఇతర ఆదివాసి,గిరిజన ఉపజాతులలో కూడా లేవు.వీరు ఎవరో కూడా ఆ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలకు తెలియదు.

ఆఖరికి గొందిపాకల పంచాయతీ విఆర్వోకు కూడా తెలియకుండా కుల ధృవీకరణ పత్రాలు జారీ అయ్యాయని,ఈ విషయాన్ని చింతపల్లి తహాశీల్దార్ వారికి 26 ఆగస్టు 2025 న అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం వారు పిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు విచారణ జరపలేదని,ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించి,ఆ కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేసి,ఆ కుల ధృవీకరణ పత్రాలు తీసుకున్నవారిపైన,జారీ చేసిన అధికారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గొందుపాకల పంచాయతీ సర్పంచ్ సాగిన వరలక్ష్మి, చింతపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గెమ్మెల అబ్బాయి నాయుడు,మార్కెట్ యార్డు వైస్చైర్మన్ రొబ్బ యశ్వంత్,గొందిపాకల గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారు : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 25**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేయడం ద్వారా ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలన,మరియు ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చగల నాయకుడు లంకల దీపక్ రెడ్డి అని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుండగా, అదే విధంగా తెలంగాణలో కూడా బిజెపి గెలిచి ప్రజలకు మంచి పాలన అందించగలదని అన్నారు.

బోరబండ డివిజన్లోని సైట్-3 పెద్దమ్మ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఉత్సాహంగా స్వాగతం పలకగా, వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఆరా తీశారు.

ప్రజలు కమలం పువ్వు గుర్తుపై బటన్ నొక్కి బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని ఘన విజయం సాధింపజేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దాసరి శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,రమేష్, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ చిన్న (దేవ సహాయం) మహిళా నాయకులు శివరంజని, సులోచన, వరలక్ష్మి కూకట్ పల్లి డివిజన్ నాయకులు అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్ రావు, బోరబండ డివిజన్ స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతిలో కూడా పేదలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కారం కాలేదు -వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.24)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంలో కూడాపేదలు,దళితులు,గిరిజనులుసాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు అందలేదని,సమస్యలు కూడా పరిష్కారం కాలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ తెలిపారు.శుక్రవారం రోజున సుందరయ్య భవన్ భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరగగా ఈ సమావేశంలో నర్సింహ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో పేదలు సాగు చేసుకుంటున్న భూములను వివిధ ప్రభుత్వ అవసరాల పేరుతో గుంజుకున్నారని,అనేక సమస్యలను సృష్టించి పాసుబుక్కులను రద్దుచేసి కొత్త పాసుబుక్కులు కూడా ఇవ్వకుండానానాఇబ్బందులుపెట్టారనివిమర్శించారు. కాంగ్రెసు ఎన్నికల్లో ప్రజలు మమ్ములను అధికారంలోకి తీసుకొస్తే ధరణి చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టం తెచ్చి,భూ సమస్యలన్నింటికీ పరిష్కారం




చూస్తామని చెప్పారని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నూతన చట్టాన్ని తెచ్చిన పేదలకు మాత్రము ఒరిగింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు.పెద్ద ఎత్తున గ్రామ రెవెన్యూ సభలు పెట్టి దరఖాస్తులు తీసుకుని సమస్యలు పరిష్కరిస్తామన్న ప్రభుత్వము ఎందుకు పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆనాడు ప్రభుత్వాలు భూ పంపిణీ నిషేధం పెడితే మేము అధికారంలకు వచ్చిన వెంటనే భువనగిరి జిల్లాల్లోని కొనసాగుతున్న ఐదు మండలాలు మూడు పట్టణాల్లో భూ పంపిణి నిషేధము ఎత్తివేస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.పాలకుల హామీలు ఎన్నికల్లో తమ గెలుపు కోసం,తమ పదవుల కోసం తప్ప పేదల సంక్షేమం కోసం కాదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితిలో మార్పు రావాలన్న, ఆత్మగౌరవంతో జీవించాలన్న భూమి చాలా కీలకమని అందుకు వెంటనే జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి పేదలు సాగు చేసుకుంటున్నాభూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీటి సాధన కోసం నవంబర్ 1 నుండి సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సర్వేలు,సదస్సులు నిర్వహించి అమలు కోసం ప్రభుత్వంపై పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలిపారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,రాచకొండ రాములమ్మ,జిల్లాఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా సహాయ కార్యదర్శిలు సిరిపంగి స్వామి,గుంటోజి శ్రీనివాస్ చారి,జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య,దొడ్డి బిక్షపతి,కొండపురం యాదగిరి,మానే సాలయ్య,గాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ.



**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న : పుల్ల ఖండం చంద్ర శేఖర్, సామాజిక సేవకులు.

మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో "ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం" లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ పుల్లఖండం చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల

సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి శ్రీ పులఖండం చంద్రశేఖర్, ధర్మపత్ని శ్రీమతి పద్మావతి, శ్రీ దేవిశెట్టి శ్రీనివాసరావు, ధర్మపత్ని శ్రీమతి కృష్ణ కుమారి, శ్రీ వేములపల్లి మల్లికార్జున్రావుఆర్థికసహకారంతోఅన్నదానకార్యక్రమం నిర్వహించబడినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ శ్రీ గ్రంధి ప్రవీణ్ , శ్రీ బండారు కృష్ణారావు తాడికొండ రాము విచ్చేసినారు.ఈకార్యక్రమంలోపల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు, చారుగుండ్ల నరసింహమూర్తి, కాజా చక్రధర్ రావు, చెడే రామకోటేశ్వరరావు, కొప్పురావూరి రామ యోగేశ్వరరావు, కొల్లా శ్రీనివాసరావు, బవిరిశెట్టి సాంబశివరావు, ఆత్మకూరి మల్లికార్జున రావు, పల్లపోతు గోపాలకృష్ణమూర్తి, లీలావతి, సముద్రాల పాపారావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులుపాల్గొన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలను దేవాలయం కమిటీ సత్కరించడం జరిగినది.

అన్నదాన కార్యక్రమం చేయదలుచుకున్న వారు

**సంప్రదించవలసిన సెల్ నెంబర్స్**

**9848677901,9440162180,9440005189, 9440197581**

# పత్తి కంది పంటలను పరిశీలించి రైతులకు తగు జాగ్రత్తలు తెలియజేసిన వ్యవసాయ అధికారి

**దొనకొండ అక్టోబర్ 24 జనసముద్రం :**

మండలంలోని దొండపాడు, పెద్దన్నపాలెం, ఆరవల్లిపాడు, వద్దిపాడు, పడమటి వెంకటాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి, కంది పంటలను పరిశీలించి రైతులకు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ, ఆయన మాట్లాడుతూ పంటలలో ముందుగా నీరు నిలబడకుండాఎప్పటికప్పుడుతీసివేసెలాచూసుకోవాలని మరియు మూడు గ్రాములు కాపరాక్షి క్లోరైడ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. పత్తిలో పూత, పిందే రాలకుండా నివారించడానికి 1.5 గ్రాములు బోరాక్స్ పిచికారి చేయాలని, అధిక తేమను నివారించడానికి 19:19:19 లేదా



17:17:17 లేదా పొటాషియం నైట్రేట్ లేదా రెండు శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేసుకొని అధికతేమను నివారించి పంటలను కాపాడుకోవాలని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. వెంకట్రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ధనరాజ్, లక్ష్మణరావు, సురేంద్ర గౌడ్, విన్నీ బాబు, కమల మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,అక్టోబర్ 25.2025

# రైల్వే కోడూర్ నాయకులకి ఇంత కక్కుర్తి.. ఎందుకో!!

- స్పందించిన బిజెపి మండల అధ్యక్షులు, మాజీ రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ కన్వీనర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు..!!
- ఉన్నది పోయి..!!ఉంచుకున్నది పోయా..!! అన్నట్లుంది నాయకులు చేస్తున్న పరిస్థితి..?
-బాగున్న రోడ్డుని.. "జెసిపి తో".. సెంటర్లో గాడితీసి ఎటువంటి మరమ్మతులు చేయకుండా నిలిపివేయడం..!!
చింతా నగర్ లో వర్షాలకు ప్రజలు పడుతున్నా ఇబ్బంది వర్ణనాతీతం..!!



**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి , అక్టోబర్ 24 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పట్టణంలోని చింతం నగర్ లో కొత్త రోడ్డు నిర్మాణం పేరుతో బాగున్న రోడ్డును( జె సి బి ) లతో రోడ్డు మధ్యలో త్రవ్వి అస్తవ్యస్తంగా చేశారు. కనీసం నడవడానికి వీలులేకుండా.. వాహనాలు రాలేని పరిస్థితిలో ఉన్నవి. అత్యవసర పరిస్థితులలో ఆంబులెన్స్ కూడా రాలేని పరిస్థితిలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్థానిక మండల రెవెన్యూ అధికారులు డి, టీ మానసా కి మరియు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగిరెడ్డి కి మరియు పంచాయతీ కార్యదర్శి శివశంకర్ రాజు ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈకార్యక్రమం రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు పర్యవేక్షణలో, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీ జయప్రకాష్ నారాయణ వర్మ , బిజెపి మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ తో పాటు మరికొందరు పాల్గొనడం జరిగింది.

# హేమంత్ గౌడ్ వివాహానికి హాజరైన టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్, అక్టోబర్ 24::**

కొడతాల ప్రవంత్ గౌడ్ సోదరులు హేమంత్ గౌడ్ వివాహము,ఈనెల 23 తారీకు రాత్రి మైదుకూరు బద్రి పల్లె కు చెందిన పులి శ్రీనివాసులు కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి ఉషా తో జరిగింది. ఈ కార్యక్రమానికి కడప డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కొడతాల కాటమయ్య మరియు ఆయన కుమారుడు కొడతాల ప్రసాద్ మరియు ఒంటిమిట్ట మండలం ముఖ్యనాయకులు కొమరా వెంకట నర్సయ్య ఈశ్వరయ్య సుబ్రహ్మణ్యం ముని శంకర్ పాల్గొనడం జరిగింది

. అదేవిధంగా రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ్ శేఖర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిసి బ్యాంకు డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24**

పాలెం గొల్లపల్లి పంచాయతీ నడింపల్లి కు చెందిన సూర్య చంద్ర కుమార్తె కల్పన వివాహ వేడుకల్లో పాల్గొనీ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియని చేసిన మాజీ డిసిసి బ్యాంకు డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి
ఈ కార్యక్రమంలో బాబు స్టూడియో విజయ భాస్కర్,గురుమూర్తి,మాజీ డీలర్ వెంకటేష్ , నాగమల్లయ్య ,చలపతి నాయుడు ,శివమోహన్ నాయుడు,డీలర్ ఆంజనేయులు నాయుడు, వీరభద్ర నాయుడు, విజయ భాస్కర్ నాయుడు. తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24**

కర్నూలు జిల్లా : కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బస్సు దగ్ధమై పలువురు ప్రయాణికులు మరణించడం బాధాకరమని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ప్రమాద ఘటనపై ప్రభుత్వం అన్ని సహాయక చర్యలు చేపడుతున్నట్లు అన్నారు.గాయపడిన క్షతగాత్రులకు అత్యవసర చికిత్స అందిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు.

# మాజీ కౌన్సిలర్ నాగేశ్వర రావును పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24**

రాయచోటి పట్టణ నివాసి, మాజీ కౌన్సెలర్, వైఎస్ ఆర్ సీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర రావు ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకుని,ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు.శుక్రవారం రాయచోటి పట్టణంలోని హెచ్ ఎం డిగ్రీ కళాశాల వీధిలో నివాసం ఉన్న నాగేశ్వర రావును వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఆరోగ్యవంతుడవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్,సోషియల్ మీడియాజిల్లా అధ్యక్షుడు నరేష్ స్వామి, మాజీ ఎంపిటిసి సగినాల శివ శంకర్,నాయకులు ఆమీర్ ,జావీద్ తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గంలోని నిరుద్యోగులు ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి యార్లగడ్డ గన్నవరం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్ హబ్ లో ఉచిత శిక్షణ తరగతులు

**గన్నవరం:నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్)అక్టోబర్ 24**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ద్వారా గన్నవరం లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ వివియస్.
కృష్ణమోహన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాల మేరకు పాలిటెక్నిక్ కళాశాల లోని స్కిల్ హబ్ లో ఆఫీస్ అసిస్టెంట్ కోర్సు పై ఉచిత శిక్షణ ఇస్తామని, వచ్చె నెల లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి అని, నూతన సాంకేతికతను ఉపయోగించి, నిపుణుల ద్వారా శిక్షణ ఇచ్చి స్థానికంగా ఉన్న పరిశ్రమలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు.
జిల్లాలో ఆసక్తి కలిగిన యువతీయువకులు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు.
ఈ కోర్సుకు పదో తరగతి,ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతి యువకులు అర్హులనీ, ఆసక్తి గల అభ్యర్థులు, పూర్తి వివరాలకు 9494005725 నెంబర్లో సంప్రదించి తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు :-మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24:-**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 29న దిగువఅబ్బవరంలో పేదలందరికీ ఇళ్ళు-గృహప్రవేశంకార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్, తదితరులతో కలిసి దిగువ అబ్బవరం గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిపాడ్, ప్రజావేదిక, లబ్ధిదారుల గృహప్రవేశానికి సంబంధించిన ఏర్పాట్లను





పరిశీలించితగుసూచనలుజారీ చేసినట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని, అధికారులు అందరికీ తగిన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టే విధంగా పథకం సిద్ధం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# నేటికి చదువు రాని, సంతకం చేయని వారు వుండడం వ్యవస్థ లోపం.

-వంద శాతం అక్షరాస్యత శాతం సాధించాలి.
-జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు శిక్షణ.
-మహిళా సంఘాలలో 90 శాతం సభ్యులు చదవడం, రాయడంకు ఎదిగిన వైనం.
-వయోజన విద్య పైన అన్మినేటర్ లుకు శిక్షణ కార్యక్రమం.
-జిల్లా అక్షరాస్యత కోఆర్డినేటర్, రవి.
-మండల విద్యాశాఖ అధికారులు, లక్ష్మీదేవి తిప్పేస్వామిలు హాజరు.
-అవగాహనతోనే వయోజనులకు సంతకం చేయడం చదవడం రావడం సాధ్యం.






**కుందుర్పి, అక్టోబర్ 24జనసముద్రం న్యూస్.**

సమాజంలో ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ ఆధునిక కాలంలో సైతం ఇంకా సంతకం చేయని వ్యక్తులు కానీ చదువు రాని వ్యక్తులు కానీ ఉండడం వ్యవస్థలో లోపంగా భావిస్తున్నామని, ఏపిఎం, సర్దానప్ప, జిల్లా అక్షరాస్యత కోఆర్డినేటర్ ,రవి, మండల విద్యాశాఖ అధికారులు, లక్ష్మీదేవి, తిప్పే స్వామిలు అన్నారు.
గురువారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక వెలుగు ఐకెపి కార్యాలయంలో ఏపీఎం సర్దానప్ప ఆధ్వర్యంలో వయోజన విద్య పైన మహిళా సంఘాల సభ్యులు, అన్మినేటర్లకు ,సిసి లుకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు.
ఈసందర్భంగాపలువురు అధికారులు మాట్లాడుతూ. సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక కాలంలో ఇంకా సంతకం చేయనివారు కానీ, చదువు రానివారు కానీ ఉండటం వ్యవస్థలో లోపంగా భావిస్తున్నామన్నారు. నేటి ఆధునిక యుగంలో సంతకం చేయని వారు ,చదవడం రానివారు ఉండకుండా వుండేలా అందరూ రాయడం చదవడం ప్రతి ఒక్కరికి రావాలని ఆస్థాయికి ఎదిగేలా లక్ష్యం అన్నారు.ఆ దిశగా మహిళాసంఘాలసభ్యులు ముందుకు పయనించాలని వారు పిలుపునిచ్చారు. కావున సంతకాల్లో ఉన్నవారు కానీ బయట ఉన్న మహిళలు పురుషులు అందరికీ కనీసం చదవడం సంతకం చేయడం నేర్పించగలిగితే చాలని చెప్పారు. అలాంటి వారికి అవగాహనతోనే సంతకం చేయడం వ్యక్తులు చదవడం సాధ్యం అవుతుంది అన్నారు. ఈ క్రమంలోనే 90 శాతం మహిళలు సంఘాలలో సభ్యులుగా ఉంటున్నారు అన్నారు. కానీ ఆ సంఘాల ద్వారా అయితే మనం అక్షరాస్యత 100% చేయడానికి సులభతరం అవుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ వెలుగు సిబ్బంది ద్వారా సంతకాలు చేయడం చదవడం బయోజనులకు చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మీదేవి తిప్పేస్వామి, జిల్లా అక్షరాస్యత కోఆర్డినేటర్ రవి, ఏపీవో మురళి ఎం సి ఓ నాగేంద్ర సీసీ,లు,శివన్న, షపివుల్లా ,శ్రీనివాసులు, కామరాజు, అన్మినేటర్లు మహిళా సంఘాలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్వో సారు..!! జంగిట వారి పల్లెలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి అయ్యా..!!

## పోలింగ్ కేంద్రాన్ని మార్చాలని జంగిటి వారి పల్లె వాసులు వినతి...!!



**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్**
**అక్టోబర్ 24 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండల పరిధిలోని జంగిటివారి పల్లి పంచాయతీ చెందిన కొండేటి వెంకటరమణ, కొండేటి రాజా ,శుక్రవారం మండల తాసిల్దార్ అమర్నాథ్ పోలింగ్ బూత్ మార్చాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో చెందిన 700 ఓట్లను ఎన్నికల పోలింగ్ బూతును రాజకీయ కారణాల వలన మా గ్రామం నుండి మొలకలపాడు గ్రామానికి మార్చారని ఆ గ్రామానికి వెళ్లాలంటే ఒకటిన్నర కిలోమీటర్లు దూరం ఉంటుందని వృద్ధులు పోవాలంటే చాలా ఇబ్బందులుగా ఉన్నాయని కావున మా గ్రామంలోని కమ్యూనిటీ హాల్ సౌకర్యం కూడా ఉందని ములకలపాడు గ్రామంలో ఉన్న మా గ్రామానికి చెందిన 700 ఓట్లను అక్కడ నుండి మార్చి నూతన పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు తెలిపారు అక్కడ సక్రమంగా మమ్మల్ని ఓటు కూడా వేసుకోనిరని తెలిపారు మా గ్రామంలో బూతును ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నోసార్లు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఓటర్ల జాబితా నందు చేర్పులు, మార్పులు నిరంతరప్రక్రియ



**దర్శి అక్టోబర్ 24 జనసముద్రం :**

మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు ఓటర్ల జాబితా నందు చేర్పులు, మార్పులు నిరంతరప్రక్రియ అని దర్శి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యస్ జాన్సన్ పేర్కొన్నారు. దర్శి లోని తహశీల్దారు వారి కార్యాలయమ నందు శుక్రవారం 24 - 10 - 2025 తేదీ న అన్ని పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో దర్శి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యస్ జాన్సన్ అధ్యక్షతన సమావేశము నిర్వహించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటు హక్కు పొందాలని మరియు మరణించిన వారి ఓటు తొలగించాలని తెలిపారు. దర్శి తహసీల్దార్ యమ్. శ్రావణ్ కుమార్ త్వరలో ఓటరు జాబితాతో ఇంటింటి సర్వే జరుగుతుందని అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని బూత్ లెవల్ అధికారులకు సహకరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం వారీగా బూత్ లెవల్ ఏజంట్ లను ప్రతి పోలింగ్ కేంద్ర ములకు నియమించవలెనని ఎలక్షన్ కమీషన్ ఆదేశించి నందున అందరు బూత్లెవల్ ఏజంట్ లను నియమించవలసినదిగా కోరియున్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు , అయిదు మండలాల తహశీల్దార్లు మరియు రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కపాస్ యాప్ పై రైతులకు అవగాహన సదస్సు

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 25:**

మండల పరిధిలోని లక్ష్మీపురం, పెద్దబీరవల్లి గ్రామాలలో కిసాన్ కపాస్ యాప్ పై అవగాహన సదస్సును సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర పరిశీలించారు. రైతులందరు ఈ సీసన్ నుంచి పత్తిని సీసిఐ కేంద్రాలలో అమ్మాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ అనే మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలి. ఈ యాప్ లో రైతు యొక్క మొబైల్ నంబర్ తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోని, జిన్నింగ్ మిల్లులకు నిర్దేశించిన తేదీకి పత్తిని తీసుకువెళ్లి విక్రయించుకోవాలి అని తెలిపారు. కావున పత్తి పంట వేసుకున్న రైతులందరు మీ మీ సంబంధిత ఏఈవోలు దగ్గరికి వెళ్లి పంట నమోదు వెబ్సైటులో మీ యొక్క మైబైల్ నంబర్ సరిగ్గా వుందో లేదో చూసుకొని లేని యెడల మీ మొబైల్ నంబర్ సరిచేసుకోవాలి. మొబైల్ నంబర్ సరిగ్గా లేకపోతే పత్తి సీసీఐ లో అమ్ముకోవడం



కుదరదు కాబట్టి పత్తి రైతులందరు ఇది గమనించి మీమీక్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి మొబైల్ నంబర్ సరిచేసుకోవాలి అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు గోగుల హరికృష్ణ, పండగ అనూష మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ప్రమాణస్వీకారానికి సుగవాసి ప్రసాద్ బాబుకి ఆహ్వాన పత్రిక

**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24**



శుక్రవారం ఉదయం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని కొట్టే లక్ష్మీపతి, కొట్టే శేఖర్ ,కొట్టే రాఘవ ఆధ్వర్యంలో కొట్టే వారి కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి 26 వ తేదీ

ఆదివారం శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా కొట్టే సాయి ప్రసాద్ ప్రమాణస్వీకారానికి ప్రసాద్ బాబు కి శాలువ కప్పి పూలమాల వేసి ఆహ్వాన పత్రిక అందజేసి కొట్టే వారి కుటుంబం ఆహ్వానించారు

# ముమ్మరంగా తనిఖీలు చేస్తున్న పోలీసులు..!

## "డ్రాంక్ అండ్ డ్రైవ్" లో దొరుకుతున్న వాహనదారులు..!!



- మద్యం తాగి వాహనాలు నడిపిన 5 మందికి జైలు శిక్ష..!
- 12 మందికి రు" 5500 జరిమానా..

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ అక్టోబర్ 24 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా, రాయచోటి : జిల్లా ఏస్పీ దీరాజ్ కునుబిల్లి ఆదేశాలు మేరకు రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బివి. చలపతి వాహనాలు తనిఖీలు మరియు డ్రాంక్ అండ్ డ్రైవ్ లు చేపట్టాగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 17 మందికి అక్టోబర్ 23, 2025 న కోర్టు శిక్ష విధించింది. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తేజస్విని (ఇంచార్జ్ మేజిస్ట్రేట్) 12 మందికి ఒక్కొక్కరికి రూ. 5,500 జరిమానా విధించగా, మిగిలిన 5 మందికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పడిన ఐదుగురు ప్రస్తుతం రాయచోటి సబ్ జైలులో ఉన్నారు.

యస్ ఐ, బి వి. చలపతి మాట్లాడుతు.... డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పటిష్టంగా కొనసాగుతాయని, మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గౌరారంలో దత్త మందిర నూతన నిర్మాణానికి భూమి పూజ చేసిన బాసర ఆలయ పండితులు రాజేశ్వర్

**అక్టోబర్ 24 జనసముద్రం న్యూస్**

కామారెడ్డిజిల్లా పిట్ల మండలంలోని గౌరారం గ్రామంలో దత్త మందిర నూతన నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం బాసర సరస్వతీ ఆలయ పూజారి పండితులు రాజేశ్వర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు హనుమంతరావు పటేల్ గ్రామ కమిటీ సభ్యులు దత్త మహారాజ్ సార నారాయణ గౌరారం గ్రామ మాజీ సర్పంచ్ అనసూయ శంకర్ సార దత్తు గ్రామ సభ్యులు డి సాయిలు



కుమ్మరిఅంజయ్య శంకర్ రాజు సిద్దయ్య రవి బద్ది రాములు దశరథ్ పండరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram